visit us @ http://epaper.suryaa.com


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మంగళవారం | 10 జూన్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 228

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



సూర్య 18వ వసంతంలోకి...

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ శుద్ధ చతుర్దశి ఉ.10.45, అనూరాధ సా.5.44 వర్జ్యం రా.11.49 నుంచి 1.34 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.03 నుంచి 8.55 వరకు తిరిగి రా.10.51 నుంచి 11.35 వరకు

## 11 ఏళ్లలో దేశ రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చిన మోడీ

### బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా



ప్రధాని మోడీ 11 ఏళ్లలో దేశ ముఖ చిత్రాన్ని మార్చేశారని కేంద్రమంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. జూన్ 9 నాటికి మోడీ ప్రభుత్వం వచ్చి 11 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యాలయంలో జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు.

6లో

## వర్తమానాన్ని వదిలేసి.. 2047 గురించి కలలా?

### ఎన్డీఏ సర్కార్ 11 ఏళ్ల పాలనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు




6లో

## ప్రజలారా! సర్వేలో పాల్గొనండి

ఎన్డీఏ 11 ఏళ్ల పాలనలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవతరించిందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. వాతావరణ మార్పులు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో ప్రపంచ గళంగానూ మారిందని పేర్కొన్నారు.

- 11 సంవత్సరాల తమ పాలనపై ప్రజాభిప్రాయం కోరిన ప్రధాని మోడీ
- భారతదేశాన్ని మార్చిన 11 కీలక విజయాల గురించి ప్రస్తావన
- వృద్ధి ప్రయాణంపై నమో యాప్‌లో సర్వేలో పాల్గొనాలని వినతి
- వికసిత్ భారత్‌కు అమృత్ కాల్ కార్యక్రమం ఆరంభం
- ఇటీవలే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవం
- సామాజిక ఉన్నతే లక్ష్యంగా 11 ఏళ్లుగా సుపరిపాలన
- ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్లు



6లో

## ఉగ్రవాదాన్ని వదిలేస్తేనే సింధూ జలాలపై చర్చ

- భారత్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలంటూ పాక్ అభ్యర్థనకు నో
- పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిగా సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్
- పాకిస్తాన్‌లో నీటి సంక్షోభం
- సింధు నదీ వ్యవస్థ నుంచి నీటి విడుదలలో 13.3 శాతం కోత
- పాక్‌లో ఖరీఫ్ పంటలపై ప్రభావం
- ఒప్పందం పునఃపరిశీలించాలని కోరుతూ భారత్‌కు పాక్ నాలుగుసార్లు లేఖలు
- వర్షాకాలంలో వరద సమాచారం అందక పాక్‌కు ముంపు ముప్పు పెరిగే అవకాశం

సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కారణంగా నీటి కటకట ఏర్పడుతుండటంతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వస్తోంది. ఖరీఫ్ సీజన్లో నీటి కష్టాలు తీవ్రమయ్యే అవకాశం ఉండటం వల్ల సింధూ జలాలపై నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలని మరోసారి భారత్ను కోరింది. పాక్ అభ్యర్థనను భారత్ తోసిపుచ్చింది. ఉగ్రవాదం సమస్య పరిష్కారం అయ్యే వరకూ సింధూ జలాల ఒప్పందంపై నిలిపివేత కొనసాగుతుందని, పాక్తో చర్చలు ఉండబోవని స్పష్టం చేసింది.



6లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## స్వర్ణాంధ్ర విజన్‌కు ఊతం

- జిల్లా, నియోజకవర్గ కార్యాలయాల ఏర్పాటు కొత్త చరిత్ర
- ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు
- 26 జిల్లా, 175 నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు

జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ఏర్పాటుతో స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయం లేదని...ఇప్పుడు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటుతో ఆ లోటు తీరిందని ముఖ్యమంత్రి అన్నారు. కార్యాలయం ఏర్పాటుతో పాటు 9 మందితో టీమ్ కూడా ఇస్తున్నామని... ఇక విజన్ అమలును తర్వాత స్థాయికి తీసుకువెళ్లాల్సింది



2లో

## ఏడాదిలో ప్రభుత్వ స్కూళ్లలో సీట్లకు సిఫారసులు



3లో

- సమస్యలపై స్పందించే విద్యామంత్రి రావడం అదృష్టం
- షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి అచ్చెన్న
- గిరిజన పాఠశాలలో చదివి మంత్రిస్థాయికి చేరానన్న సంధ్యారాణి
- అభివృద్ధిలో వెనుకబడ్డా విద్యలో ముందున్నామన్న బొనెల

## ప్రైవేటు రంగాన్ని మించి ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దుతాం!


- ప్రభుత్వవిద్యను బలోపేతం చేయడానికే సంస్కరణలు
- రాబోయే నాలుగేళ్లలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తాం
- కష్టపడి చదివే బాధ్యత మీది... మేం చేయూత నందిస్తాం!
- జీవితంలో ఏస్థాయికి చేరినా వ్యక్తిత్వాన్ని కాపాడుకోండి
- షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి నారా లోకేష్

ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రైవేటురంగానికి మించి అద్భుతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో విద్యారంగంలో అనేక సంస్కరణలు తెస్తున్నా, అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నా, సంస్కరణల ద్వారా రాబోయే నాలుగేళ్లలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.




2లో

## అంతా ఇంతే!




రాజకీయ నాయకులే మీడియా యాజమాన్యాలైతే ఇంకెక్కడి స్వేచ్ఛ

## కొమ్మినేని అరెస్టు



2లో

- దొంగ కేసు పెట్టారు
- సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఇంటికి వెళ్లిన పోలీసులు
- తుళ్లూరు రావాలని కోరిన వైనం, ఐడీ కార్డులు మాత్రమే చూపించారని వెల్లడి
- పోలీసులు స్నేహపూర్వకంగానే ప్రవర్తించారు, మర్యాదగానే ఉన్నారని చెప్పిన కొమ్మినేని

## మెరిట్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు



2లో

- విజయవాడ, విశాఖలో అవార్డుల ప్రదాన కార్యక్రమాలు
- హోమ్‌మంత్రి అనిత


## భవిష్యత్ షైనింగ్ స్టార్స్ దే

- ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ విద్య
- విద్య గొప్పతనం తెలిపిన సీఎం చంద్రబాబు
- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



3లో

## మదిని దోచిన మసులా బీచ్ ఫెస్టివల్స్



2లో

- తన్మయం చెందిన పర్యాటక హృదయాలు
- నాలుగు రోజుల పాటు పులకింత

వేసవి ఎండలను లెక్క చేయలేదు అర్ధరాత్రి దాటినా బీచ్ ను వదిలి వెళ్ళలేదు అంతగా పర్యాటకల మనసు దోచాయి మసులా బీచ్ ఫెస్టివల్స్ నాలుగు రోజులపాటు పర్యాటక హృదయాలు ఎంతో తన్మయం చెందాయి.

## శరవేగంగా రహదారుల నిర్మాణం



- జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలి
- ఈ ఏడాది 1,040 కి.మీ. జాతీయ రహదారుల నిర్మాణ లక్ష్యం
- రహదారుల అభివృద్ధిపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

వివరాలు-2లో



## మెరిట్ విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 4,168 మంది విద్యార్థులను షైనింగ్ స్టార్స్ అవార్డుల పేరుతో సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా అన్ని జిల్లాల్లో ఉత్తమ అత్యుత్తమ కనబరి చిన విద్యార్థులకు సోమవారం ఈ అవార్డులతో సత్కరించారు. విజయనగరం జిల్లాలో షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానం కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరి చిన విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం హోంమంత్రి మాట్లా డుతూ.. ప్రభుత్వ పాఠ శాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని కొనియా డారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ షైనింగ్ స్టార్స్ పేరుతో విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేయడం చాలా సంతోషమన్నారు. విద్య.. విలువలు నేర్పుతుందన్నారు. విద్య విలువలు నేర్పుతుంది అనే పదానికి నిదర్శనం అశోక్ గజపతిరాజు అని అన్నారు. పిల్లల కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారని.. పిల్లలు విజయం వెనుక తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంటుందన్నారు. పిల్లలకు చదువే భవిష్యత్తు, చదువే పెట్టుబడి అని చెప్పు కొచ్చారు. ప్రతీ విద్యార్థి లక్ష్యం దిశగా ముందుకు వెళ్ళాలని తెలిపారు. పిల్లలకు నడవడిక చాలా ముఖ్యమని.. పిల్లలు జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి అని సూచించారు. అటు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జిల్లా స్థాయి ఉత్తమ విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డ్సు ప్రదానం చేశారు. షైనింగ్ స్టార్స్ అవార్డ్స్‌కు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, ఎమ్మెల్యే బోండా ఉమా, కలెక్టర్ లక్ష్మీశ, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంక ట్రావు, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ ముఖ్య అతిథులుగా విచ్చే శారు. ఈ సందర్భంగా టెన్త్ , ఇంటర్‌లో ఉత్తీర్ణ మార్పులు సంపాదించిన విద్యార్థులకు అవార్డ్సు అందజేశారు. టెన్త్‌లో ఉత్తీర్ణత మార్కులు వచ్చిన 131 మందికి, ఇంటర్‌లో ఉత్తీర్ణత పొందిన 43 మంది విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డ్సును ప్రదానం చేశారు. ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు రూ.20,000 వేలు పారితోషకం, మెడల్, ప్రశంసా పత్రాన్ని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, ఎమ్మెల్యే బోండా ఉమ, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. విశాఖలో షైనింగ్ స్టార్స్ అవార్డ్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 121 మంది విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. పాఠశాల విద్యా శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సత్కరించారు.

# స్వర్ణాంధ్ర విజన్‌కు ఊతం

**● జిల్లా, నియోజకవర్గ కార్యాలయాల ఏర్పాటు కొత్త చరిత్ర ● ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు కేటాయింపు ● 26 జిల్లా, 175 నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ఏర్పాటుతో స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయం లేదని...ఇప్పుడు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ల ఏర్పాటుతో ఆ లోటు తీరిందని ముఖ్యమంత్రి అన్నారు. కార్యాలయం ఏర్పాటుతో పాటు 9 మందితో టీమ్ కూడా ఇస్తున్నామని... ఇక విజన్ అమలును తర్వాత స్థాయికి తీసుకువెళ్లాల్సింది మీరేనని ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, అధికారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి అన్నా రు. ఎమ్మెల్యేలకు ఇది ఒకమంచి అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల్ని భాగస్వాముల్ని చేయాల్సిందిగా సూచించారు. సోమవారం సచివాలయం నుంచి రాష్ట్రంలోని 26 జిల్లాలు, 175 నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు వర్చువల్‌గా ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు.. వీడియా కాన్ఫరెన్స్ ద్వారా ప్రజాప్రతినిధులు, అధికారులతో విజన్ అమలుపై చర్చించారు. జిల్లా, నియోజకవర్గంలో విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలు పూర్తిస్థాయిలో పనిచేస్తాయని, ఒక్కో కార్యాలయ నిర్వహణకు రూ.10 లక్షలు అందిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఎమ్మెల్యే అధ్యక్షుడిగా యాక్షన్ ప్లాన్ యూనిట్**

నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్‌కు ఎమ్మెల్యే అధ్యక్షుడిగా ఉంటారు. నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కార్యనిర్వహణ ఉపాధ్యక్షులుగా వ్యవహరిస్తారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ, మున్సిపాలిటీ / నగర పంచాయతీ ఛైర్మన్, ఆర్డీఓ/సబ్ కలెక్టర్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సభ్యులుగా ఉంటారు. నియోజ కవర్గ కేంద్రానికి చెందిన ఎంపీడీవో కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ప్రతీ నియోజక వర్గంలో ఇందుకోసం కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నాం. ఈ కార్యాలయాలు... నియోజకవర్గ ఎమ్మెల్యే-1, జిల్లా నోడల్ ఆఫీసర్1, అకడెమిషియన్1, యువ ప్రొఫెషనల్1, విజన్ స్టాఫ్ ()5... ఇలా 9 మంది టీమ్‌తో పనిచేస్తారు. అని సీఎం అన్నారు.

**వచ్చే 2 ఏళ్లలో 3వ ఆర్థికవ్యవస్థగా భారత్**

అధికారం వచ్చిన ఏడాదిలోపే విజన్ రూపొందించుకున్నాం. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు అయ్యే నాటికి ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్-2047 తీసుకువస్తే, దానికి అనుబంధంగా రాష్ట్రంలో స్వర్ణాంధ్ర-2047 విజన్ రూపొందించుకున్నాం. మనం ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఇటీవల చేరుకుంది. వచ్చే రెండేళ్లలో 3వ స్థానం చేరుకుంటాం. ప్రపంచంలో అత్యధిక తలసరి ఆదాయం భారతీయులు ఆర్జిస్తున్నారు. అందులో 30 శాతంపైనే తెలుగువారు ఉన్నారు. ఇది కొనసాగించి, మరింత ఉన్నత స్థానానికి చేరుకోవాల్సి ఉంది. అని ముఖ్యమంత్రి చెప్పారు.

**10 ప్రధాన సూత్రాలతో స్వర్ణాంధ్ర-2047**

పేదరికం లేని సమాజం, ఉద్యోగ కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, వ్యవసాయ సాంకేతికత, అంతర్జాతీయ స్థాయి లాజిస్టిక్స్, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు-బ్రాండింగ్, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్..ఇలా 10 ప్రధాన సూత్రాలతో కార్యాచరణ నిర్దేశించుకున్నాం. అని ముఖ్యమంత్రి చెప్పారు.

**అన్ని జిల్లాలు సమానంగా అభివృద్ధి**

వాట్సప్ గవర్నన్స్ ద్వారా 400కి పైగా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. వచ్చే 2 నెలల్లో మొత్తం ప్రభుత్వ సేవల్ని మన మిత్రతో పొందవచ్చు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, సచివాలయ స్థాయిల్లో విజన్ అమలు ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ హెల్తీ, వెల్తీ, హ్యాపీ రాష్ట్రంగా ఉండాలనేది మన అంతిమ లక్ష్యం. రాష్ట్రంతో పాటు 26 జిల్లాలకు విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లు సిద్ధం చేశాం. విజన్ యాక్షన్ ప్లాన్ పర్యవేక్షణ, అమలుకు ప్లానింగ్ విభాగం, జీఏడీ, ఐటీఈ సీ, ఆర్టీజీఎస్, గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, ఫైనాన్స్, ఐపీఆర్, సీఎంఓ కలిసి పనిచేస్తున్నాయి. 26 జిల్లాలకు గాను 5 ఏళ్ల రోడ్‌మ్యాప్ రూపొందించాం. లక్ష్యాలను సాధించడం కోసం యూనిట్లు ఏర్పాటు చేస్తున్నాం. స్వర్ణాంధ్ర విజన్-2047తో పాటు ఈ నాలుగేళ్లలో ఏమి చేస్తాం అనేది ప్లాన్ చేసుకోవాలి. అన్ని జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందేలా చూస్తున్నాం.

**ఆగస్ట్ 15 కల్లా 15 లక్షల బంగారు కుటుంబాల దత్తత**

ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు, అలాగే అమరావతిలో రతన్ టాటా హబ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. సేవల రంగంపై ఎక్కువ దృష్టి పెడుతున్నాం. ఆదాయం పెరిగితే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలం. టెక్నాలజీని అనుసంధానం చేస్తున్నాం. మానవతా దృక్పథంతో పరిపాలన సాగాలి. తల్లికివం దనం ఈ నెలలో ప్రారంభిస్తున్నాం. ఆగస్ట్ 15న ఫ్రీ బస్ ఇస్తాం. దీపం పథకంలో భాగంగా ఇక నుంచి అకౌంట్‌కు నేరుగా డబ్బు జమచేస్తాం. రాష్ట్రం పునర్నిర్మాస్తామని మాట ఇచ్చాం. జీరోపావర్టీ-పీ4 కార్యక్రమం చేపట్టాం. ఆగస్ట్ 15 కల్లా 15 లక్షల బంగారు కుటుంబాలను... మార్గదర్శులు దత్తత తీసుకునేలా ప్రయత్నం చేస్తున్నాం. ఇందులో రిఫరల్ విధానం తీసుకొచ్చి ఎక్కువ మంది మార్గదర్శులను పరిచయం చేసే అధికారులను అవార్డులు ఇస్తాం.

**ప్రధానంగా 10 రంగాల అభివృద్ధి**

1.వ్యవసాయం, 2.పాడి, మత్స్య హార్టికల్చర్ రంగాలు, 3.పరిశ్రమలు, వాణిజ్యం, లాజిస్టిక్స్, 4.సేవల రంగం ఐటి, 5.ఆరోగ్యం, వైద్య సౌకర్యాలు, 6.విద్య నైపుణ్య అభివృద్ధి, 7.పర్యావరణం సహజ వనరుల పరిరక్షణ, 8.మౌలిక వసతులు రోడ్లు, నీటి పథకాలు, ఇల్లు, 9. పట్టణాభివృద్ధి గ్రామాభివృద్ధి, 10.పాలన సామర్థ్యం, డిజిటల్ గవర్నెన్స్...ఇలా 10 రంగాలను ప్రధానంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించారు.

**డయాఫ్రమ్ కాపాడకపోవడం వల్లే పోలవరం ఆలస్యం**

గత ప్రభుత్వంలో డయాఫ్రమ్ వాల్ పరిరక్షించి ఉంటే పోలవరం ఎప్పుడో పూర్తయ్యేది. అయినా 2027 కల్లా పూర్తిచేస్తాం. అమరావతిని 2028 నాటికి నిర్మి స్తాం. విశాఖను ముంబైలా తీర్చిదిద్దేలా ప్రయత్నిస్తున్నాం. 2026కి భోగాపురం విమానాశ్రయం సాకారం అవుతుంది. పోలవరం-బనకచర్ల అనుసంధానం, విశాఖ-విజయవాడలో మెట్రోరైళ్లు, విశాఖ రైల్వే జోన్, పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తాం.

**ఏడాదిలోనే ప్రజలకు నమ్మకాన్ని ఇచ్చాం**


ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. అన్ని వ్యవస్థలను గాడిన పెడుతున్నాం. గత ప్రభుత్వం 93 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో తిరిగి 78 ప్రాజెక్టులను పునరుద్ధరించాం. పరిశ్ర మలు పెట్టాలంటే భయపడ్డారు...పెట్టుబడిదారుల్లో ధైర్యం నింపుతున్నాం. సమస్యలు ఉన్నా ప్రజలకు ఏడాదిలోనే ఒక నమ్మకాన్ని ఇచ్చాం. కేంద్ర సాయాన్ని తీసుకుంటున్నాం. మరింత కష్టపడాల్సి ఉంది. మనకున్న నిధులన్నీ సమీకరించి సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. 15 శాతం వృద్ధి సాధించాలి. దీనికి నిర్దిష్టమైన ప్రణాళికలు అమలు చేస్తాం.

**రామ్మోహన్ నాయుడును అభినందించిన సీఎం**

విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు... జీరో పావర్టీ పీ4 కార్యక్రమం కింద 10 బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రికి తెలిపారు. రామ్మోహన్ నాయుడుని అభినందించిన ముఖ్యమంత్రి... మిగిలిన ప్రజాప్రతినిధులు కూడా దత్తత తీసుకుని మార్గదర్శి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పది, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు అవార్డులు


**● విద్యా వ్యవస్థలో నాణ్యత, ప్రమాణాలు పెంచేందుకు షైనింగ్ సార్ట్స అవార్డులు అందిస్తున్నామన్నం ● 172 మందిని అవార్డులతో సత్కరించిన మంత్రి ● సాధారణ విద్యను పక్కనబెట్టి అవకాశాల గని అయిన క్వాంటం వ్యాలీని అభ్యసించాలని సూచన ● పట్టుదల, కష్టపడేతత్వం, బాగా చదవగలిగిన నేర్పు, సృజనాత్మకత, టెక్నాలజీని అందిపుచ్చుకునే సామర్థ్యం అలవరుచుకోవాలని విద్యార్థులకు పిలుపు**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఒక దేశవు భవిష్యత్తు తరగతి గదిలో నిర్ణయించబడుతుందన్న వ్యాఖ్యలను గుర్తుచేస్తూ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తూర్పుగోదావరి జిల్లాలో 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ లో అత్యుత్తమ ప్రతిభ చూపిన 172 మంది విద్యార్థులను షైనింగ్ స్టార్స్ అవార్డులతో సత్కరించారు. పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు సోమవారం రాజమహేంద్రవరం టి. నగర్, గోదావరి గట్టు సమీపంలోని శ్రీ త్యాగరాజ నారాయణ దాస సేవా సమితి వేదికగా పదవ తరగతి, ఇంటర్ లో అత్యుత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమ మహో త్సవం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జలవనరుల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మ ల రామానా యుడు, మంత్రి కందుల దుర్గేష్, స్థానిక ప్రజా ప్రతిని దులు, అధికా రులు పాల్గొని విద్యార్థులకు అవార్డులు అందించారు. విద్యా వ్యవస్థలో నాణ్యత, ప్రమాణాలు పెంచేందుకు అందిస్తున్న షైనింగ్ అవార్డులు అందుకున్న ప్రతి ఒక్క విద్యార్థికీ మంత్రి దుర్గేష్ అభినందనలు తెలిపారు. విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభకు అహర్నిశలు కృషి చేసిన విద్యాశాఖ అధ్యాపక బృందాన్ని, డీఈవోను, తల్లిదండ్రులను మంత్రి దుర్గేష్ అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రజల కష్టాలు తీర్చేందుకు కృషి చేసి తాము కూడా ప్రతిభా పుర స్కారం పొందాలనే స్ఫూర్తిని నేడు అవార్డులు అందుకుం టున్న విద్యార్థులు రగిలించారన్నారు. విద్యార్థులంతా సంపూర్ణంగా చదువులో నిమగ్నమై ప్రతిభ చూపడం ఆనందంగా ఉంద న్నారు. నేటి ప్రపంచానికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచన మేరకు ప్రతి ఒక్కా హార్డ్ వర్క్ కాదు స్మార్ట్ వర్క్ చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అద్భుతమైన వాతావరణం సృష్టించిందన్నారు. మంచి విజన్ ఉన్న నాయకులు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తున్నారన్నారు. ప్రపంచం సాంకేతిక ప్రగతి సాధిస్తున్న నేపథ్యంలో కాలం చెల్లిన సాధారణ విద్యను పక్కనబెట్టి ఉపాధి అవకాశాలను కల్పించే ఆర్టిఫీషియల్ ఇంటె లిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం వ్యాలీ తదితర టెక్నాలజీలను ఒడిసి పట్టుకోవాలని సూచించారు. రూ.2500 కోట్ల పెట్టుబడితో 2030 నాటికి 2 బిలియన్ ల క్వాంటం ఎకానమీ తద్వారా 5000 స్కిల్డ్ జాబ్స్ కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థులంతా తమ ప్రతిభను ఆయా రంగాల్లో మలుచుకుంటే భవిష్యత్ బాగుంటు ందన్నారు. టెక్నాలజీ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు తనకు ఆదర్శమని సాక్షాత్తు ప్రధాన మంత్రి చెప్పిన మాటలను ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గుర్తుచేశారు. ఏ రంగంలో అయినా కొత్త రకమైన ఏ టెక్నాలజీ వచ్చినా ముందు ఏపీ నుండే ఆరంభం అవుతుందని తెలిపారు. నెట్ వర్కింగ్ రిపిట్, కటింగ్ హెచ్ టెక్నాలజీస్ ప్రభుత్వ విధానమని, ప్రతి విద్యార్థి దీన్ని అందిపుచ్చు కోవాలన్నారు. ఈ క్రమంలో ఆడపిల్లల అవసరాలు గుర్తించి ప్రభుత్వ బడుల్లో టాయిలెట్ల ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఆ అవసరాన్ని గుర్తించి ఏర్పాటు చేస్తోందన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. విద్యార్థులంతా బాగా చదువుకొని క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచిం చారు. వయసు పెరుగుతుందనే ఉద్దేశంతో విద్యార్థులు చెడు వ్యసనాలకు గురికా వద్దని, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, బానిస కావొద్దని కోరారు. మత్తుప దార్థాలకు బాని సలైతే జీవితం నాశనమై భవిష్యత్ అంధకారం అవుతుందని వివరించారు. విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలిగితే ఈ కార్యక్రమానికి సహకరిం చినవారవుతారన్నారు.

# రాష్ట్రంలో శరవేగంగా రహదారుల నిర్మాణం

**● జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలి ● ఈ ఏడాది 1,040 కి.మీ. జాతీయ రహదారుల నిర్మాణం లక్ష్యం ● రహదారుల అభివృద్ధిపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికా రులను ఆదేశించారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని చెప్పారు. సోమవారం సచివాలయంలో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని పరిశీలించారు. నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై అసంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి... ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. మరోవైపు ఎన్‌హెచ్ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కి.మీ రహదారులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

రూ.76,856 కోట్లతో 144 ప్రాజెక్టుల నిర్మాణం : రాష్ట్రంలో మొత్తం 8,744 కి.మీ వరకు రహదారులు ఉండగా... వీటిలో 4,406 కి.మీ మేర ఎన్‌హెచ్ఏఐ రహదారులు, పీఐయూ-ఎంఓఆర్టీహెచ్ పరిధిలో 641 కి.మీ. రహదారులు, అలాగే ఎన్‌హెచ్(ఆర్ అండ్ బి) కింద 3,697 కి.మీ. రహదా రులు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్‌హెచ్ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.76,856 కోట్లతో 144 ప్రాజెక్టులకు చెందిన 3,483 కి.మీ వరకు రహదారులు నిర్మాణంలో ఉన్నాయి. మరికొన్నింటిని త్వరలో చేపట్టనున్నారు. వీటిలో ఎన్‌హెచ్ఏఐ కింద 1,392 కి.మీ. రహదారులు, 2,091 కి.మీ ఎంవోఆర్‌టీహెచ్ రహదారులు ఉన్నాయి. ఇందులో ఈ సంవత్సరం రూ.20,067 కోట్ల విలువైన 1,040 కి.మీ. రహదారి పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి లక్ష్యం నిర్దేశి ంచారు. గుంతలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ : గుంతలు లేని రహదారులు కోసం గత ఏడాది నవంబర్‌లో రూ.860.81 కోట్లతో ముఖ్యమంత్రి ప్రారంభించిన పనుల్లో 97 శాతం ఈ జూన్ 6 నాటికి పూర్తయ్యాయి. 19,475 కి.మీ. మేర రహ దారుల్లో గుంతలన్ని పూడ్చి.. మరమ్మతులయ్యాయి.

# ప్రైవేటురంగాన్ని మించి ప్రభుత్వ విద్యను తీర్చిదిద్దుతాం!

**● ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికే సంస్కరణలు ● రాబోయే నాలుగేళ్లలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తాం ● కష్టపడి చదివే బాధ్యత మీది... మేం చేయూత నందిస్తాం! ● జీవితంలో ఏస్థాయికి చేరినా వ్యక్తిత్వాన్ని కాపాడుకోండి ● షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి నారా లోకేష్**



పార్వతీపురం: ప్రభుత్వ విద్యావ్యవస్థను ప్రైవేటురంగానికి మించి అద్భుతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో విద్యారంగంలో అనేక సంస్కరణలు తెస్తున్నా, అహర్నిశలు కష్టపడి పనిచే స్తున్నా, సంస్కరణల ద్వారా రాబోయే నాలుగేళ్లలో అద్భుతమైన ఫలితాలు సాధిస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. పదోతరగతి, ఇంటర్మీడి యట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని ప్రోత్సహించే ందుకు రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన షైనింగ్ స్టార్స్ అవార్డ్సు -2025లో భాగంగా పార్వతీపురంలో నిర్వహించిన కార్యక్ర మానికి మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లాలో పదోతరగతిలో ప్రతిభ కనబర్చిన 95మంది, ఇంటర్మీడియట్ లో ప్రతిభకన బర్చిన 26మందిని మంత్రి లోకేష్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ... మెరుగైన ఫలితాల సాధనకు వందరోజుల యాక్షన్ ప్లాన్ అమలుచేస్తున్నాం. ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టాం. ఇది సంస్కరణల్లో తొలి అడుగు మాత్రమే. మీరు ఆంధ్రప్రదేశ్ బిడ్డలు, మీ ప్రతిభను గుర్తించే బాధ్యత నాది. రాబోయేరోజుల్లో ప్రభుత్వ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తిరిగి మీ పాఠశాలలకు సేవచేయాలి. మీ జూనియర్లకు గైడ్ చేయడం ద్వారా స్ఫూర్తినివ్వండి.

**మీరు సాధించిన విజయాలు దేశానికి తెలియాలి**

ఈరోజు మీరుసాధించిన విజయాలు భారతదేశానికి తెలి యాల్సిన అవసరం ఉంది. పేదరికం నుంచి బయటపడటానికి చదువే ఏకైక మార్గం. జీవితంలో ఏం కోల్పోయినా చదువును ఎవరూ దూరంచేయలేరు. మీరంతా కష్టపడి బాగా చదివారు. హ్యాట్రిక్ సాధించిన పార్వతీపురం మన్యం జిల్లా ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు అభినందనలు. మిమ్మల్ని చూసి మేము గర్వపడుతున్నాం. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలనే లక్ష్యంతో అనేక సంస్క రణలు తెస్తున్నాం. పిల్లలకు మంచి భవిష్యత్తు కల్పించాలని ముఖ్యమంత్రి గారి ఆలోచనకు అనుగుణంగా పనిచేస్తున్నాం. మీకు అద్భుతమైన ఫౌండేషన్ ఉంది. అవకాశాలను నిచ్చెనమెట్లుగా ఉపయోగించుకుని మీరు ఉన్నత శిఖరాలకు ఎదగాలి. మీకు ప్రభుత్వం అండగా ఉంటుంది.

**ఇప్పటినుంచే జీవితంలో అసలు పరీక్ష**

పదోతరగతి విద్యార్థులకు ఇప్పటినుంచే అసలు పరీక్ష మొదలవుతుంది, దానిపేరే జీవితం. పరీక్ష పెట్టే భగవంతుడే జయించేశక్తి కూడా దేవుడు ఇస్తాడు. కష్టాలు అందరికీ ఉంటాయి, వాటిని అధిగమించి లక్ష్యాన్ని చేరుకున్న వారే విజేత లుగా నిలుస్తారు. విద్యార్థులు ప్రశ్నించడం ద్వారా తమ అను మానాలను నివృత్తి చేసుకోవాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి వయసు 75సంవత్సరాలు. ఇప్పటికీ ఆయనలో ఎక్కడా వయోభారం కనపడదు. మా అందరికంటే స్పీడ్ గా పరుగెడతారు. మహానాడు 3రోజుల్లో అందరం పడిపోయాం, బాబుగారు మాత్రం యాక్టివ్ గా ఉన్నారు. క్రమశిక్షణ లేకపోతే జీవితంలో ఏదీ సాధించలేరు. ఆయన నుంచి ప్రతిఒక్కరూ క్రమశిక్షణ నేర్చుకోవాలి.

**విద్యార్థులారా... పక్కదారి పట్టొద్దు!**

కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు కొత్తజీవితం ప్రారంభవుతుంది. ఒకసారి మీరు పక్కదారి పడితే జీవితాలు నాశనమవుతాయి. మీ తల్లిదండ్రులు మీ ప్రవర్తన ఉండాలి. యువగళం పాదయాత్రలో చంద్రగిరి నియోజకవర్గంలో ఓ తల్లి ఆవేదన చూశాక డ్రగ్స్ వల్ల జీవితాల నాశనం అవుతున్నాయని గుర్తించి డ్రగ్స్ వద్దు బ్రో క్యాంపెయిన్ ప్రారంభించాం. డ్రగ్స్ పై మన ప్రభుత్వం యుద్ధం చేస్తోంది. తప్పుచేస్తే మీతోపాటు తల్లిదం డ్రులు ఇబ్బందిపడతారు. మంచిచెడులకు తేడా, తెలుసుకుని ముందుకువెళ్లాలి. పట్టుదల, క్రమశిక్షణ వల్ల మీరంతా ఈ స్థాయికి వచ్చారు. భారతదేశం గర్వపడేలా మీరంతా ఉన్నతస్థానాలకు చేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.

## కొమ్మినేని అరెస్టు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి మహిళలను కించపరిచిన కేసులో సాక్షి ఛానెల్‌కు చెందిన జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లో కొమ్మినేనిని అరెస్ట్ చేసిన పోలీసులు ఆయనను విజయవాడకు తరలిస్తు న్నారు. అమరావతి మహిళలను కించపరిచిన కేసులో జర్నలిస్టులు కొమ్మినేని శ్రీనివాస్ రావు, కృష్ణం రాజులపై ఇప్పటికే కేసులు నమోదైన విషయం తెలిసిందే. సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని కొమ్మినేని శ్రీనివాసరావు ఇంటికి ఆంధ్రప్రదేశ్ పోలీసులు వెళ్ళారు. కొమ్మినేని తన కార్యాలయానికి వెళ్లే క్రమంలో బయటకు రాగా, ఆయనను ఆంధ్ర పోలీసులు నిర్బంధించారు. పోలీసులు ఆయన్ను తిరిగి ఇంటిలోకి వెళ్ళనీయకుండా తుళ్ళూరుకు రావాలని కోరారు. అనంతరం కొమ్మినేనిని విజయవాడకు తరలించారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పోలీసులు తనను నిర్బంధంలోకి తీసుకున్నారని, తన 50 ఏళ్ల జర్నలిజం చరిత్రలో ఇలాంటి సంఘటన మొదటిసారి చూస్తున్నానని కొమ్మినేని వ్యాఖ్యానించారు. రెడ్ బుక్ రాజ్యాంగం తన వరకూ కూడా వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అమరావతి మహిళలను ఏ విధంగానూ కించ పరచలేదని, తనకు గానీ, తన సంస్థకు గానీ సంబంధం లేని అంశంలో తనను అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు.

### ఆడబిడ్డలను కించపరిచే వ్యాఖ్యలు

## క్షమించరాని నేరం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆడబిడ్డలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు తెలిపారు. భూములిచ్చిన రైతులపై కొందరు నోరు పారేసుకోవడం దారుణమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి, సభ్యసమాజం సహించలేనివని చెప్పారు. ఎకరా భూమి ఉన్న రైతులు కూడా రాజధాని కోసం భూములిచ్చారని గుర్తుచేశారు. భవిష్యత్ తరాల కోసం వారు చేసిన త్యాగాలు నిరుపమానమైనవని కొనియాడారు. ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం కలిగించడం క్షమించరాని నేరమని, బాధ్యులైన ప్రతిఒక్కరిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వెంకయ్యానాయుడు కోరారు.

## మదిని దోచిన మసులా బీచ్ ఫెస్టివల్స్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వేసవి ఎండలను లెక్క చేయలేదు అర్ధరాత్రి దాటినా బీచ్ ను వదిలి వెళ్ళలేదు అంతగా పర్యాటకల మనసు దోచాయి మసులా బీచ్ ఫెస్టివల్స్ నాలుగు రోజులపాటు పర్యాటక హృదయాలు ఎంతో తన్మయం చెందాయి. కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీ పట్నం లోని మంగినపూడి లో నాలుగు రోజులు పాటు అంగరంగ వైభవంగా మసులా బీచ్ ఫెస్టివల్స్ నిర్వహించారు. ఈనెల 5 నుంచి 8 వరకు సముద్రతీరంలో మసులా బీచ్ ఫెస్టివల్స్ తారాస్థాయిలో జరిగాయి. వీటి నిర్వహణలో రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర తన మార్కును మరోసారి రుజువు చేసుకున్నారు. అతి తక్కువ సమయంలో అత్యంత పెద్ద ఈవెంట్ ను నిర్వహించి శభాష్ అనిపించుకున్నారు. వినూత్న కార్యక్రమాలతో అబ్బురపరిచాయి. బీచ్ ఫెస్టివల్స్ ప్రారంభానికి ముందు రోజు మచిలీపట్నం టౌన్ లో నిర్వహించిన 2కే రన్ మొదలుకొని ఫెస్టివల్స్ ముగింపు వరకు చక్కటి కార్యక్రమాలు నిర్వహించారు. 2కె రన్ లో భైరవం చిత్ర హీరోలు మంచు మనోజ్,నారా రోహిత్ పాల్గొనగా ఆ కార్యక్రమం మసులా బీచ్ ఫెస్టివల్స్ విజయవంతానికి నాంది పలికాయి. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా 5వ తేదీ ప్రారంభమైన మసులా బీచ్ ఫెస్టివల్స్ ఎనిమిదో తేదీ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగానే సత్య ప్రసాద్ రాకతో ముగిశాయి. రెండో రోజు గీతామాధురి సంగీత కచేరి, హరిహర వీరమల్లు చిత్రం బృందం ప్రోగ్రాం, జబర్దస్త్ టీం చేసిన కామెడీ పర్యాటకులను అబ్బురపరిచాయి . హీరోయిన్ నిధి అగర్వాల్ వయ్యారాలు ఒలకబోయగా యువత మనసు పారేసుకున్నారు.


## జగన్‌పై బూతులతో రెచ్చిపోయిన రేణుకా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో తాజాగా అమరావతి రాజధానిని వేశ్యల రాజధానిగా అభివర్ణిస్తూ సాక్షి టీవీలో జరిగిన చర్చలో ప్యానలిస్ట్ కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలు, వాటిని అడ్డుకోలేదన్న కారణంతో ఇవాళ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు కలకలం రేపుతు న్నాయి. అయితే ఇలాంటిదే మరో ఘటన చోటు చేసుకుంది. అయితే ఈసారి అధికార టీడీపీకి మద్దతుగా ఉండే ఓ టీవీ ఛానల్లో ఇది జరిగింది. ఇందులో కృష్ణంరాజు స్థానంలో ఏకంగా తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి వచ్చి చేరారు. అమరావతి స్థానంలో వైఎస్ జగన్ ఈ దూషణలు ఎదుర్కొన్నారు. టీవీ5 ఛానల్లో ఇవాళ సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుపై చర్చ సాగుతోంది. ఇందులో ఫోన్ ఇన్ ద్వారా అందుబాటులోకి వచ్చిన తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి ఈ ఘటనపై స్పందిస్తూ రెచ్చిపోయారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ ను టార్గెట్ చేస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బూతులతో ఆయనపై రెచ్చిపోయారు. అమరావతిపై వ్యాఖ్యల వివాదంలో కనీసం ముందుకొచ్చి సాహసం చేయని వెధవ అంటూ జగన్ నుద్దేశించి వ్యాఖ్యానించారు. జగన్ పుట్టినప్పుడే విజయమ్మ ఆయన గొంతు నులిమి చంపేస్తే పీడా పోయేది అంటూ రేణుకా చౌదరి ఈ సందర్భంగా అనుచిత వ్యాఖ్యలు చేశారు.

### నిరసనలు చేసిన తెగ

## అర్గనైజ్డ్‌గా ఉన్న సంకర తెగ




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజధాని అమరావతి మహిళలపై వైసీపీకి చెందిన సాక్షి టీవీ చర్చ కార్యక్రమంలో జర్నలిస్ట్ కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం సృష్టించిన సంగతి తెలిసిందే. అలాంటి వేళ వైసీపీ నేతలు తమ తీరు మార్చుకోవడం లేదు. సాక్షిలో చేసిన ఆ వ్యాఖ్యలను పార్టీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి సమర్థించారు. అలాగే రాజధాని మహిళలపై అక్కసు వెళ్లగక్కుతూ తీవ్ర పదజాలంతో దూషించారు. సోమవారం ఆయన అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా నిరసనలు చేస్తున్న మహిళలను పిశాచాలు, రాక్షసులు అంటూ సజ్జల వ్యాఖ్యానించారు. ఆవేదనతో నిరసనలు చేస్తున్న రాజధాని మహిళలను సంకర తెగ అంటూ తీవ్ర పదజాలంతో దూషించారు. నిరసనలు చేసిన తెగ అర్గనైజ్డ్‌గా ఉన్న సంకర తెగ అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి అనడం సంచలనంగా మారింది. సాక్షి మీడియాలో ఇటీవల చర్చ కార్యక్రమంలో జర్నలిస్ట్ కృష్ణంరాజు మాట్లాడుతూ.. రాజధాని అమరావతి వేశ్యల రాజధాని అంటూ కామెంట్ చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు ఈ వ్యాఖ్యలను ఖండించలేదు. అంతేకాకుండా.. ఈ వ్యాఖ్యలను ఆయన చాలా సాదా సీదాగా తీసుకున్నారు. అయితే ఈ చర్చ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలపై అమరావతి ప్రాంత మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి మీడియా యాజమాన్యం క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేస్తూ మహిళలు ఆందోళనకు దిగారు. ఈ వ్యవహారంపై రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# సముద్ర కాలుష్యాన్ని నివారించాలి

మానవజీవితం నీటితో ముడిపడి ఉన్నది. జీవులు ధృవించింది, పరిణమించింది నీటి ఆధారంగానే. ప్రపంచం మొత్తం మహాసముద్రాల బలం మీదనే ఉందని మనకు ఇప్పటికే తెలుసు, భూమిలో 70 శాతం మహా సముద్రాలు ఉన్నాయి. మహా సముద్రాలు మన జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం భూమి, పర్యావరణాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. భూమిపై లభించే మొత్తం నీటిలో 97 శాతం మహా సముద్రాలలో ఉంది. మనం ఊపిరి పీల్చుకోవాల్సిన ఆక్సిజన్లో 70 శాతం మహా సముద్రాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. జీవుల శరీరము లో 70–80 శాతము నీరే ఉంటుంది . సముద్ర సంపదను తన ఆర్థిక ప్రగతికి పునాదిగా మార్చుకున్నాడు మనిషి. నేడు ఒక అంచనా ప్రకారము ప్రపంచ జనాభా లో 25% సముద్రతీర ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. నీరులేనిది జీవుల మనుగడ ఉండదు ... ఏప్రాణీ బ్రతకదు. సాగర జీవసంపద విశేషమైనది. సాగరంలో దొరికే జీవ సంపదలో ప్రధాన స్థానము చేపలదే. తరువాత తాబేళు , తిమింగళాలు, సీల్సు, మున్నగు నవి. సముద్ర తీరాన్ని ఆధారముగా చేసుకొని లభించే పక్షిజాతి అనేకము. ఇవి కాక కోరల్స్, మత్యాల నిచ్చే ఆల్చిప్పలు మున్నగునవి. సముద్రంలో పనికిరాని పదార్ధము లేదు. ఆ వైద్యపరంగా వాడుతారు. సముద్రాలలో గ్యాస్ లభిస్తుంది. ప్రపంచ సముద్ర దినోత్సవం ప్రతి ఏటా జూన్ 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించ బడుతుంది. సముద్ర రక్షణ గురించి ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపు కుంటున్నారు. 1992 లో బ్రెజిల్ లోని రియోడి జనీరోలో ధరిత్రి సదస్సు జరిగింది. ఆ సందర్భముగా సముద్రాలమీద అవగాహన పెంచాలని నిర్ణయించారు. నాటి వరకు తుఫాన్లును మాత్రమే చూసిన తీర ప్రజలకు 2005 లో వచ్చిన సునామీ %ా%.. అది సృష్టించిన బీభత్సం తర్వాత ఇక సాగర దినోత్సవం ద్వారా సముద్రాల మీద ప్రజల ఆలోచనలను మార్చాల్సిన అవసరము ఉందని తీర్మానించుకున్నారు. 2008 లో ఐక్యరాజ్య సమితి చేసిన తీర్మానం ద్వారా 2009 నుండి ప్రపంచ సాగర దినోత్సవ నిర్వహణ ప్రారంభ మైంది. నాటి నుండి ప్రతియేటా జూన్ 08 న " సముద్ర/ సాగర దినోత్సవం" గా జరుపు కుంటున్నారు. ప్రపంచ సముద్ర దినోత్సవం" మహా సముద్రాలు సంబంధిత విషయాలు, ఆహార భద్రత, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత, సముద్ర వనరులు వినియోగం, వాతావరణ మార్పు మొదలైన వాటి యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకో వడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది. ఇంటర్నేషనల్ హైడ్రోగ్రాఫిక్ ఆర్గనైజేషన్ వారు జలభాగాన్ని మొత్తం ఐదు మహాసముద్రాలుగా విభజించారు. ఐదు మహా సముద్రాలతో కలిసి మొత్తం 100 నుండి 110 సముద్రాలను గుర్తించ వచ్చును. వీటిలో అట్లాంటిక్ లో అత్యధికంగా 40, ఫసిఫిక్ లో 33, ఆర్కిటిక్ లో 17, అంటార్కిటిక్ లో 11, హిందూమహా సముద్రములో 9 ఉ న్నాయి. భూగోళము మీద మూడింట రెండు వంతులు మేర సముద్రము ఆవరించి వుంది. విస్తారమైన ఉప్పునీటి భాగాన్నే సముద్రమంటారు. మానవులు వినియోగించే అధిక శాతం ప్రోటీన్లు సముద్ర జీవులైన చేపలు, రొయ్యలు మొదలగు మత్స్యసంపద ద్వారా వస్తున్నదే. వాతావరణంలో మార్పులను మానవ నివాసానికి అనుకూల ముగా మారుస్తున్నది సముద్రాలే. మానవులకు నీటివనరులను అందించే వర్షాలు కురిసేది సముద్ర జలాలు నీరు ఆవిరవడంవలనే. గాలి విస్తున్నది. ఉష్ణోగ్రతను నియంత్రిస్తున్నది సముద్రాలే. మనిషి సహజ వాయువు, ముడి చమురు నిక్షేపాలును సముద్ర గర్భము నుండే పొందుతున్నారు. సముద్ర జీవులను ఆహార, ఔషధ తయారీ లో వినియోగించడం జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ వాణిజ్యంలో 80% ప్రజలకు మరియు సమాజానికి అంతర్జా తీయ షిప్పింగ్ ఉపయోగ పడుతుంది. మహా సముద్రాలైనా, సముద్రాలైనా వాటికుండే ప్రత్యేక లక్షణం నిరంతర చలనం. సముద్ర జలాలు ఒక్క క్షణము కూడా నిలకడగా ఉండవు. నిరంతరం ఏర్పడే అలలు అంతు చిక్కని లోతు సముద్ర జలాల ప్రత్యేకతలు. సూర్య చంద్రుల ఆకర్షణ శక్తి వల్ల సముద్రపు నీరు పైకి లేస్తుంది. అలా లేచిన నీటిని భూమి ఆకర్షణ శక్తి తనవైపు ఆకర్షిస్తుంది. అందువల్ల ఆ నీరు క్రమంగా ఒక అల రూపంలో సముద్రతీరం వైపు సాగుతూ వస్తుంది. సముద్రాలు, మహా సముద్రాలు, చిన్న నీటి వస్తువులు భూమిపై జీవనానికి ఆధారం. అవి లేకుండా ఆధునిక నాగరికత అసాధ్యం. మానవుడు సముద్రాలను చాలా చక్కగా ఉపయోగిస్తాడు. నీటి ఉ ఉపరితలంపై పదివేల నౌకలు ప్రయాణిస్తాయి, సైనిక జలాంత ర్గాములు నీటి కింద ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది టన్నుల చేపలను లోతుల నుండి తీసి, సముద్రపు అడుగుభాగం నుండి చమురు బయటకు పంపుతారు. నీటి ఉపరితలంపై ఏదైనా పరికరాల పని ఎగ్జాస్ట్ వాయువుల ఉద్గారంతో పాటు, తరచూ వివిధ సాంకేతిక ద్రవాల లీకేజీతో కూడి ఉంటుంది. ఉదాహరణకు, ఇంధనం. అదనంగా, వ్యవసాయ క్షేత్రాలకు శుద్ధి చేయడానికి ఉపయోగించే రసాయనాలు, సమీపంలోని విశ్రాంతి గృహాల నుండి మురుగు నీరు మరియు చమురు ఉత్పత్తులు క్రమంగా సముద్రాలలోకి వస్తున్నాయి. ఇవన్నీ చేపల మరణానికి, నీటి రసాయన కూర్పులో స్థానిక మార్పులు మరియు ఇతర అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తుంది. నీటి వనరులను నీటిని పొంద టానికి మాత్రమే కాకుండా, రవాణా, పారిశ్రామిక మరియు వైద్య ప్రయో జనాల కోసం కూడా ఉపయోగ పడుతుంది. భూమి యొక్క నీటి వనరులను ఉపయోగించే ప్రక్రియలో, చాలా హాని కలుగుతున్నది. సముద్రాలకు జరిగే ప్రధాన నష్టం కాలుష్యం. ఏదైనా సముద్రా నికి కాలుష్యానికి ప్రత్యేకమైన, స్థిరమైన మూలం ప్రవహించే నదులు. అనేక నగరాల గుండా వెళుతున్న నీరు కాలువలు, నదుల ద్వారా అదనపు కాలుష్యంతో సముద్రాలలో కలుస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా, మిలియన్ల క్యూబిక్ మీటర్ల రసాయనాలు, ఇతర ద్రవ వ్యర్థాలు సముద్రాలలో చేరుతున్నాయి. ప్రస్తుతానికి మానవ అవసరాలకు, అనియంత్రిత చమురు తీయడం సమస్య తీవ్రంగా ఉంది. ఇది సముద్ర జీవులకు కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తుంది. అలాగే, కొన్ని జాతుల చేపలు (ప్రధానంగా ట్యూనా చేపల కుటుంబం నుండి) క్లిష్టమైన పరిస్థితిలో ఉన్నాయి, ఎందుకంటే అవి యూ. ఎన్. గణాంకాల ప్రకారం 90% వద్ద పట్టుబడు తున్నాయి. సముద్ర జలం వల్ల లబ్దిపొందు తూన్న మానవుడు తాను కలిగిస్తున్న నష్టం గురించి గాని, సముద్ర జలాలలో వస్తున్న మార్పును అంతగా పట్టించు కోవడంలేదు. తన చర్యల వల్ల కాలుష్యము అధికమై భూతాపము పెరిగి ధృవాలలోని మంచు కరిగిపోతుందని సముద్రమట్టము పెరుగుతుందని గమనించి, మానవుడు మేల్కొనక తప్పదు. నేటి వరకు పర్యావరణమంటే అడవులు, నదుల వరకే అనుకుని వాటికి సంబంధించిన అవగాహన మాత్రమే కల్పిస్తున్న అంతర్జాతీయ సంస్థలు సముద్ర జలాల గురించి ప్రజలకు తెలియ చెప్పాల్సిన అవసరాన్ని గుర్తించాలి.

# సుపరిపాలనదిశగా నవ్యాంధ్ర

■ అయిదు దశాబ్ధాలరాజకీయ అనుభవంలో పోరాటాలు ■ సంచలన నిర్ణయాలు.. మలుపుతిప్పిన అడుగులు.. ■ అడుగడుగునా ఎన్నో ఒడిదొడుకులు. ఎప్పటికప్పుడు ఎన్నో సవాళ్లు ■ సవాళ్లు సంక్షోభాల నుంచే ధైర్యంగా అవకాశాలు ఎదుర్కొంటున్న తీరు ■ అద్భుత పోరాట పటిమ, రాజకీయ చతురత నేత సిఎం చంద్రబాబు నాయుడు





వాసంశెట్టి సుభాష్
కార్మిక శాఖ మంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

దేశ రాజకీయాల్లోదిహేనేళ్ళు ముఖ్యమంత్రి, మరో పదిహేను సంవత్సరాలు ప్రతిపక్షనాయకుడుగా రికార్డు ఆయన సొంతం. స్వర్గీయ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఆశీస్సులతో జాతి గర్వించదగ్గ ఓ రాజకీయవేత్త దేశానికి పరిచయమయ్యారు. అక్కడి నుంచి ఇక వెనుదిరిగి చూసుకోలేదు. అడుగడుగునా ఎన్నో ఒడిదొడుకులు. ఎప్పటికప్పుడు ఎన్నో సవాళ్లు సంక్షోభాలు. అలాంటి సమయాల్లో కూడా ధైర్యంగా నిలబడి, అవకాశాలను వెతుక్కుంటూ సవాళ్లనుఅధిగమించుకుంటూ సాగుతున్నారు. అయిదు దశాబ్ధాలరాజకీయ అనుభవంలో పోరాటాలు.. నిర్మాణాలు.. నిర్ణయాలు.. మలుపుతిప్పిన అడుగులు.. అన్నీ కలబోసి ఏకం చేస్తే రూపుదిద్దుకున్న రూపమే నారా చంద్రబాబు నాయుడు.

నిజంగా ఆయన లేకుంటే.. రాజకీయాల్లోకిరాకపోయి ఉంటే ఏమై ఉ ఒడేది అనిఒక్కసారి ఆలోచించుకుంటే ఎక్కువమందికిక్వశ్చన్ మార్కే కనిపిస్తుంది.

గత 5 ఏళ్ళలో ఆయన ఎదుర్కొనన్ని సమస్యలు, సవాళ్ళు, వేధింపులు అన్నీ ఇన్నీ కావు. అదే మరొకరైతే రాజకీయాల నుంచి తప్పుకునేవారు. మరో పార్టీ అయితే చెల్లాచెదురు అయిపోయేది! కానీ 74 ఏళ్ళ వయసులో కూడా చంద్రబాబు నాయుడు అద్భుతమైన పోరాట పటిమ, రాజకీయ చతురతతో ముందుకు సాగుతూ, పార్టీని కాపాడుకుంటూ తనకు తిరుగేలేదనుకున్న జగన్మోహన్ రెడ్డిని మట్టి కరిపించి మళ్ళీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సుపరిపాలన అందించారు.

కనుక చంద్రబాబు నాయుడు రాజకీయ ప్రస్థానాన్ని రెండుగా విభజించి చూస్తే రాష్ట్రాభివృద్ధి కోసం తపించే ముఖ్యమంత్రిగా కనిపిస్తారు. ప్రతిపక్షనాయకుడుగా చూస్తే అపర చాణక్యుడు వంటి గొప్ప మేధావి అయిన పోరాట యోధుడుగా కనిపిస్తారు. అయితే అధికారంలో ఉన్నా లేకపోయినా సిఎం చంద్రబాబు నాయుడు ఏనాడూ మిడిసిపడలేదు. కేసీఆర్, జగన్ చివరికి కొడాలి నాని, రోజా వంటివారు కూడా తనని అవహేళన చేస్తున్నా సంయమనం కోల్పోలేదు. సరైన అవకాశం కోసం చాలా ఓపికగా ఎదురుచూస్తుంటారు. సమయం వచ్చినప్పుడు అందరి బాకీలు వడ్డీతో సహా తప్పక చెల్లించేస్తుంటారు. అందుకు నిదర్శనంగా జగన్, కేసీఆర్ మన కళ్ళ ముందే ఉన్నారు. అనన్ని ప్రగల్భాలు పలికిన జగన్, కేసీఆర్ పరిస్థితి నేడు ఎలా ఉందో, సిఎం చంద్రబాబు నాయుడు ఏ స్థాయిలో ఉన్నారో అందరూ చూస్తూనే ఉన్నారు. కనుక సింహం అడవిలో ఉన్నా బోనులో ఉన్న సింహమే అన్నట్లు అధికారంలో ఉన్నా లేకపోయినా చంద్రబాబు నాయుడు%ా% చంద్రబాబు నాయుడే.

అందుకే ఆయనఅలుపెరుగని శ్రామికుడు , అపర చాణక్యుడు ,అమరావతీ రాజధాని నిర్మాణ చతురుడు గా పేరు గడించారు.రాజకీయాల్లో 'విజనరీ' అనగానేఠక్కునగుర్తొచ్చే పేరు చంద్రబాబు. పాలనలో టెక్నాలజీని వినియోగించడం, వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టడంలో ఆయన ఆద్యుడు.

టీడీపీ అధినేతగా.. నవ్యాంధ్రప్రదేశ్ కు రెండవసారి ముఖ్యమంత్రిగా.. దేశంలోనే సీనియర్ మోస్ట్ పొలిటీషియన్గా.. దేశ రాజకీయాలను ప్రభావితం చేయగలిగిన అతికొద్దిమంది నాయకుల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి. ఇంత ఘనకీర్తిసాధించినవారుమచ్చుకైన కనిపించరు. 75 ఏళ్ల జీవితంలో ఓ వ్యక్తి అయుదుదశాబ్దాలను రాజకీయాలకే కేటాయించడం ఒక్క చంద్రబాబు విషయంలోనే సాధ్యమైంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రజలకు కొత్త తరహా పాలనను పరిచయం చేశారు. శ్రమదానం, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, పచ్చదనం–పరిశుభ్రత, గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రాసంఘాల ఏర్పాటు, రైతుబజార్ల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆయన స్థాపించిన స్వయం సహాయక సంఘాలు గ్రామీణ పేద మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. డ్వాక్రా సంఘాల విజయ గాథలు తెలుసుకోవడానికి దేశ, విదేశీ ప్రముఖులు రాష్ట్రాన్ని సందర్శించారు. ఆంధ్రప్రదేశ్లో సాధించిన మహిళా ఆర్థిక స్వావలంబన గురించి బ్రిటన్ పార్లమెంటులో ప్రత్యేకంగా ప్రస్తావించారు.

'పనిచేసే ముఖ్యమంత్రి' అన్న పేరు చాలా త్వరగా వచ్చింది. భారీ వర్షాలు, తుపానుల వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు 24గంటల్లోపే అక్కడికి చేరుకుని పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేంతవరకు దగ్గరుండి పర్యవేక్షించిన ముఖ్యమంత్రిని ఆయనకు ముందు ఎవరినీ చూడలేదు. 1996లో కోనసీమను భారీ తుపాను అతలాకుతలం చేసినప్పుడు, ఆయన నవ్యాంధ్ర పగ్గాలు చేపట్టాక హుద్హుద్, తిత్లీ వంటి తుపానులు ఉత్తరాంధ్రలో బీభత్సం సృష్టించినప్పుడు ఆయన వారం, పది రోజులపాటు అక్కడే మకాం వేసి పరిస్థితి చక్కదిద్దాకే వెనుతిరిగారు.

విభజనతో ఆంధ్రప్రదేశ్కు జరిగిన దగా కంటే2019 నుంచి ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రానికి జరిగిన నష్టమే ఎక్కువన్నది చంద్రబాబు తరచూ చెప్పే మాట! జగన్ పాలనలో దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిన పెట్టి, రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బృహత్తర బాధ్యత ఇప్పుడు చంద్రబాబుపై ఉంది. ఐదేళ్లపాటు ఆయన అలుపెరగకుండా శ్రమించినా జగన్ వచ్చి ఒక్క ఛాన్స్ అనడంతో ప్రజలు ఆయనను నమ్మారు. చంద్రబాబు కంటే బాగా అభివృద్ధి చేస్తారేమోననుకుని2019లో ఒక్క ఛాన్స్ ఇచ్చారు. ఐదేళ్ల విధ్వంసకర పాలన చూశాక చంద్రబాబు విలువేంటో, రాష్ట్రానికి ఆయన అవసరమేంటో గుర్తించారు.

ఏడాది క్రితం ప్రజలు ఇచ్చిన అధికారాన్ని రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యతగా భావించి ప్రతి రోజూ పనిచేస్తున్నతనదైన శైలిలో పాలనను సాగిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు చంద్రబాబు. ప్రజల ఆశలు, ఆకాంక్షల నెరవేర్చేందుకు ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేందుకు పాలనను గాడిన పెట్టి...సంక్షేమాన్ని అందిస్తూ... అభివృద్ధి పట్టాలెక్కించడంలో ఆయనకు ఆయనే సాటి.

రాష్ట్ర విభజన కంటే ఐదేళ్ల జగన్ విధ్వంసక పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరిగిందని తెలుసుకున్నారు. ఈసారి అసాధారణ సంఖ్యలో సీట్లు కట్టబెట్టి, కనీవినీ ఎరుగని మెజారిటీలతో కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబుకు మరోసారి పట్టం కట్టారు. అందుకే రాష్ట్ర భవిష్యత్తును చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకుని రేయింబవళ్ళ పనిచేస్తున్నారు! రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బృహత్తర బాధ్యతను తనభుజస్కంధాలపైనే ఉంచారు. జగన్ పాలనలో అన్ని వ్యవస్థలూ విధ్వంసమయ్యాక ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యాక వచ్చే ఐదేళ్లూ రాష్ట్రాన్ని పరిపాలించడం నల్లేరు మీద బండి నడక కాదని తెలిసిన తన అనుభవంతో దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిన పెడుతున్నారు., తీవ్ర నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిన యువతకు మళ్లీ భరోసా ఇచ్చి, ఉపాధి కల్పనకు బాటలు వేయడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తిచేయడం, పెట్టుబడిదారుల్లో మళ్లీ విశ్వాసాన్ని పాదుకొల్పి పరిశ్రమల్ని తేవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారాలోకేష్ లు అహరం శ్రమిస్తున్నారు.! సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతూకం తప్పకుండా పాలనా రథాన్ని పరుగులు పెట్టించడంలో ఏడాది పాలనలో తన మార్కును మరో సారి రుజువు చేశారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులను రాబట్టడంలో అపర చాణక్యుడు సీఎం చంద్రబాబు. ఆ నిధులతో అభివృద్ధి, సంక్షేమం అనే జోడు గుర్రాలను పరిగెత్తించడంలోసవ్యసాచి. జగన్ తన 5 ఏళ్ల పాలనలో 94 కేంద్ర ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేశాడు. వాటిలో 74 పథకాలను పునరుద్ధరించారు సీఎం చంద్రబాబు. వాటికి తగిన నిధులను, వెనుకబడిన జిల్లాలకు ఇవ్వాల్సిన ప్రత్యేక ప్యాకేజీని, అనకాపల్లి జిల్లాలో స్టీల్ ప్లాంట్ కు ముడి ఖనిజ సరఫరా గురించి ప్రధాని మోడీతో సంప్రదించి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు సీఎం చంద్రబాబు.ఇప్పటికే పోలవరానికి రూ.12,127 కోట్లు, అమరావతి నిర్మాణానికి రూ.15,000 కోట్లను చంద్రబాబు గ సాధించారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లుకు, కడప జిల్లా కొప్పర్తికి రూ.25 కోట్ల పెట్టుబడితో పారిశ్రామిక హబ్ లను సాధించారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకే కాకుండా ప్రకాశం జిల్లాకు కూడా ప్రత్యేక ప్యాకేజీని సాధించారు. విశాఖ రైల్వే జోన్ ను సాధించిన ఘనత చంద్రబాబునాయుడుదే.

సూపర్ –6 హామీలు అమలు దిశగా అడుగులు పడ్డాయి. వచ్చే ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు సాధించేవిధంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. గత ఏడాది పాలనలోనే 6.5లక్షల కోట్లు పెట్టుబడులు రప్పించడం చంద్రబాబు పాలన దక్షతకు నిదర్శనం.. వీటిద్వారా 4.5 లక్షల ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇది తొలి అడుగు మాత్రమేనని చెప్పాలి. ఎన్టిపిసి, బిపిసిఎల్, ఆర్సెలర్ మిట్టల్, టాటా రెన్యువబుల్ పవర్, నక్కపల్లి బల్క్ డ్రగ్, రైల్వే జోన్, రిలయన్స్ సిబిజి ప్లాంట్ వంటివి ముందుకు రావడంలో చంద్రబాబు ,లోకేష్ ల కృషి అమోఘం. మెగా డిఎస్సీలో భాగంగా 16347 టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ ఒక చరిత్రే.. ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లోకి అడుగుపెట్టడంలో ముఖ్యమంత్రి కృషి అద్వితీయం.., గత ప్రభుత్వం పెన్షన్ రూ.1000 పెంచడానికి ఐదేళ్లు తీసుకుంటే, చంద్రబాబుపాలనలో ఒకేసారి వెయ్యి పెంచడం. వికలాంగుల పెన్షన్ రూ.6వేలు చేసి వారి జీవితాల్లో చంద్రోదయం నింపారు.. పెన్షన్ల కోసమే రూ.50వేల కోట్లు ఖర్చు చేస్తున్నారంటే, అదీ ఎన్డీఏకూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి. ప్రతి ఏటా 3 ఉచిత గ్యాస్ సిలండర్ల పథకాన్ని ప్రారంభించాం, తొలివిడతలో కోటి కుటుంబాలకు ఉచిత సిలండర్లు ఇచ్చిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే.

చంద్రబాబు నాయుడు కాలంతో పోటీ పడే నవయువకుడు. యువకులు అని చెప్పుకునే ఎంతోమంది నాయకుల ఊహకు సైతం అందని వేగం చంద్రబాబుది. ప్రస్తుత పరిస్థితులను రెండున్నర దశాబ్దాల క్రితమే ఊహించి అమలు పరచిన గొప్ప దార్శనికుడు. పుట్టబోయే బిడ్డ భవిష్యత్ గురించి సైతం ఊహించి అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించటం చంద్రబాబుకే సాధ్యం.

సహజంగా వయసనేది దేహానికే గాని, మనసుకు కాదు అని అందరూ అంటుంటారు. చంద్రబాబు మనసుకు వయసు ఎప్పుడూ ప్రతిబంధకం కాలేదు. అయితే ఆశ్చర్యకరంగా చంద్రబాబు దేహానికి సైతం వయసు ఛాయలు సోకక పోవటం విశేషం. ఊపిరిసలుపని పర్యటనలు వున్నప్పటికీ, గంటల తరబడి వాహనంపై నిలబడి వుండటం, అనర్గళంగా ఉపన్యాసం ఇస్తుండటం చూసిన వారెవరైనా చంద్రబాబుకు వయసు అనగలరా? అప్పట్లో ఎన్టీఆర్, ఇప్పుడు చంద్రబాబుకు మాత్రమే అది సాధ్యమయింది. ప్రజాసంక్షేమం పట్ల వున్న శ్రద్ధ, చిత్తశుద్ధి, నిబద్ధత కారణంగానే చంద్రబాబుకు అంతటి శక్తి వచ్చిందనేది నిర్వివాదాంశం. ఆ సంకల్ప బలమే చంద్రబాబుకు శ్రీరామరక్ష.

# ఉక్రెయిన్- రష్యా యుద్ధం- ముగింపుకు నోచుకోదా?

సుంకవల్లి సత్తిరాజు.
9704903463

■ అమెరికా వాణిజ్య కార్యదర్శి లుత్నిక్ నోట డోనాల్డ్ ట్రంప్ మాటలు ■ ఉగ్రమూకలకు స్వర్గధామమైన పాకిస్తాన్ పై ఉదార వైఖరి ఎందుకో? ■ రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ కు భారీగా ఆయుధాలను సరఫరా చేస్తున్న యూరప్ దేశాలు ■ రష్యాతో ఆయుధ ఒప్పందం కుదుర్చుకుంటున్న భారత్ పై ఈర్ష్యాద్వేషాలు ■ పటిష్ఠమైన రక్షణ వ్యవస్థ కలిగిన రష్యాకు సవాల్ విసిరిన ఉక్రెయిన్

రష్యాతో భారత్ తన సంబంధాలు తెంచుకోవాలని చెప్పడం ద్వారా అమెరికా దాదాపుగా భారత్ ను హెచ్చరించినట్లు గానే భావించాలి. అమెరికా వాణిజ్య కార్యదర్శి లుత్నిక్ మాటలు డోనాల్డ్ ట్రంప్ మాటలుగానే భావించాలి. రష్యా వద్ద ఆయుధాలు కొనుగోలు చేయడం వాషింగ్టన్ ను వ్యతిరేకించడమేనన్న అమెరికా వ్యాఖ్యలు అనుచితం. అమెరికా తన ఆర్థిక దివాళాకోరు తనాన్ని ట్రేడ్ డీల్స్ ద్వారా తేటతెల్లం చేస్తున్నది. భారత్ పై ప్రతీకార సుంకాలను విధిస్తూ ఇబ్బంది పెట్టాలని చూసిన ట్రంప్ కు భారత్ కూడా ప్రతీకార సుంకాలతోనే గుణపాఠం నేర్పడానికి సంసిద్ధమైనది. చిరకాల మిత్రులైన భారత్– రష్యాలను విడదీయాలనే దుర్మార్గమైన ఆలోచనకు అమెరికా స్వస్తి చెప్పాలి. ఉగ్రమూకలకు స్వర్గధామమైన పాకిస్తాన్ పట్ల అమెరికా ఉదార స్వభావాన్ని ప్రదర్శించడం సిగ్గుచేటు. ఇటీవల పుతిన్– అజిత్ దోవల్ మధ్య జరిగిన సంభాషణలు అమెరికాకే కాకుండా చైనా,పాక్, బ్రిటన్ లకు వెన్నులో వణుకు పుట్టించాయి. ఒక వైపు అమెరికా, బ్రిటన్ మరికొన్ని యూరప్ దేశాలు రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ కు భారీగా ఆయుధాలను సరఫరా చేస్తున్నాయి. ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ, భారత్ లో మారణహోమం సృష్టిస్తున్న పాక్ ను మందలించకుండా భారత్ లో ఉగ్రవాద కార్యకలాపాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న పాక్ ను ఎదురించేందుకు రష్యాతో ఆయుధ ఒప్పందం కుదుర్చుకుంటున్న భారత్ పై ఈర్ష్యాద్వేషాలను ప్రదర్శిస్తున్న అమెరికా వైఖరి అసమంజసం. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ఎంతో అందమైన ప్రాంతం. ఉగ్రవాదులతో, జిహాదీ శిక్షణలో ఎలాంటి అభివృద్ధి సాధించకుండా పి.ఓ.కె నిస్తేజంగా మారి పోయింది. పి. ఓ. కె ప్రజలకు తినడానికి తిండిలేదు. విద్య,ఉపాధి అవకాశాలు లేవు. భారత్ లోని జమ్మూ కాశ్మీర్ ఇందుకు విరుద్ధం. కాశ్మీర్ ప్రజలు టూరిజం తో ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. ఉగ్రవాదం వలన జీవితాలు ఎంత దుర్భరం గా మారతాయో అక్కడ ప్రజలకు అర్థమైనది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కొంత కాలం అలజడులు చెలరేగినా అక్కడ జరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలు కాశ్మీర్ ప్రజల్లో మార్పును తెచ్చిన మాట కాదనలేని సత్యం.ఎవరో కొద్ది మంది చేసే పనుల వలన కాశ్మీర్ లో ఏదో జరిగిపోతుందనుకోవడం విడ్డూరం. జమ్మూకాశ్మీర్ లో జరుగుతున్న అభివృద్ధిని గమనించిన తరువాత పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రజలు కూడా భారత్ లో విలీనం కావాలని కోరుకుంటున్నారు. జై శంకర్, యోగి ఆదిత్యనాథ్, రాజ్ నాథ్ సింగ్ వంటి వారు పి. ఓ.కె స్వాధీనం గురించి ఇదివరకే తమ అభిప్రాయాలను కుండ బద్దలు గొట్టినట్టు చెప్పారు. పి. ఓ. కె ను భారత్ స్వాధీనం చేసుకుంటుందా? ఇందుకు చైనా, అమెరికా లు అభ్యంతరం చెప్పి, పాక్ కు ఆయుధాలు సరఫరా చేసి భారత్ పై యుద్ధానికి ప్రేరేపిస్తాయా? అనే విషయం తేలాలి. రష్యా– ఉక్రెయిన్ల మధ్య గత మూడున్నర సంవత్సరాలుగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఆపడం అమెరికాకు చేతకాలేదు. పైగా ట్రంప్ ను జెలెన్ స్కీ ప్రత్యక్షంగానే విమర్శించిన విషయం మరవలేం. తన మద్దతు లేకపోతే ఉక్రెయిన్ యుద్ధం చేయలేదని డాంభికాలు పలికిన అమెరికాను సవాల్ చేస్తూ, మునుపెన్నడూ లేని విధంగా రష్యాపై ఉక్రెయిన్ స్పైడర్ వెబ్ ఆపరేషన్ ను చేపట్టి రష్యా ను భయపడేలా చేసింది. రష్యా లోని కీలకమైన క్రిమియా బ్రిడ్జిని ఉక్రెయిన్ కూల్చింది. 41 యుద్ధ విమానాలు, ఒక బ్రిడ్జిని ధ్వంసం చేసి పటిష్ఠమైన రక్షణ వ్యవస్థ కలిగిన రష్యాకు సవాల్ విసిరిన ఉక్రెయిన్ కు నాటో దేశాలు సహకారం అందించడం వలన జరిగే మహా విలయాన్ని ఊహించగలమా?రష్యా కూడా ఉక్రెయిన్ కు చెందిన వందలాది మంది సైనికులను హతమార్చినట్టు ప్రకటించుకుంది. ఉక్రెయిన్ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా చేసిన హెచ్చరిక ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో చెప్పలేం.రష్యాకు యుద్ధంలో సహాయం చేయడానికి ఉత్తర కొరియా సంసిద్ధత వ్యక్తం చేసింది. వేలాది సైన్యం,ఆయుధాలతో కిమ్ రష్యాకు అండగా ఉండబోతున్నారు. ఉక్రెయిన్ రష్యాపై ఆకస్మికంగా దాడిచేసి ఎయిర్ బేస్ లను ధ్వంసం చేయడం అవాంఛనీయ పరిణామంగా భావించాలి. అహం దెబ్బతిన్న రష్యా ఉక్రెయిన్ పై భారీ స్థాయిలో విరుచుకు పడడానికి సిదంగా ఉంది. రష్యా రిటాలియేషన్ ఏ స్థాయిలో ఉంటుందో ఊహించలేం. ఈ పరిణామాల వలన అమెరికా,నాటో దేశాలు ఉక్రెయిన్ పక్షాన నిలబడి, భారీ యుద్ధానికి తెరతీసే అవకాశముంది. రష్యా– ఉక్రెయిన్ యుద్ధం ముగింపు దశకు చేరుకుందని అందరూ భావిస్తున్న తరుణంలో అనుకోని విధమైన మలుపులు తిరుగుతూ ప్రపంచాన్ని భయానకమైన వాతావరణం లోకి నెట్టింది. ఉక్రెయిన్ పై ప్రతీకారం తీర్చుకుంటామని రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్ కు స్పష్టం చేసారు. ఎక్స్ ద్వారా ట్రంప్ ఈ విషయాన్ని తేల్చి చెప్పారు. భారత్ –రష్యా సంబంధాలను అమెరికా జీర్ణించుకోలేక పోతున్నది.భారతదేశానికి అంతర్జాతీయంగా అన్ని విధాలుగా సహకరిస్తున్న ఏకైక విశ్వసనీయమైన దేశం రష్యా. అలాంటి రష్యాకు మన దేశం ఎంతో రుణపడి ఉంది. 1971 లో జరిగిన ఇండో–పాక్ యుద్ధంలో అమెరికా, బ్రిటన్ వంటి దేశాలు పాకిస్తాన్ కు మద్దతు తెలిపినా, అప్పటి సోవియట్ యూనియన్ భారత్ కు అన్ని విధాల సాయం చేసి నిజమైన స్నేహానికి నిర్వచనం చెప్పింది. అప్పటి సోవియట్ యూనియన్ నుంచి నేటి రష్యా వరకు భారత్ కు వెన్నంటి ఉన్న మిత్ర దేశంతో భారత్ ను వేరుచేయాలని అమెరికా విఫల ప్రయత్నాలు చేస్తున్నది.ఆసియా,ఐరోపా ఖండాల్లో విస్తరించి ఉన్న రష్యా ఒకప్పటి సోవియట్ యూనియన్ లో ఒక భాగం. కొన్ని దేశాల కుట్రల వలన, మిఖాయిల్ గోర్బచేవ్ విధానాల వలన ఎంతో ఖ్యాతి గాంచిన సోవియట్ యూనియన్ విడిపోయింది. 15 కామన్ వెల్త్ ఇండిపెండెంట్ స్టేట్స్ లో రష్యా ఒక కీలకమైన దేశం.

సోవియట్ యూనియన్ నుంచి విడిపోయిన రష్యా ఈనాటికీ మిగిలిన ప్రాంతాల కంటే అత్యధిక ఆయుధ,సైనిక బలగం గల దేశం. అప్పటి సోవియట్ యూనియన్ మాదిరిగా రష్యా కూడా ఒక అగ్రరాజ్యం.ప్రపంచంలోనే అత్యధిక విస్తీర్ణం గల దేశంగా మైదానాలతో,వ్యవసాయ భూములతో,సహజ వనరులతో తులతూగుతున్న రష్యా అంటే ఈనాటికీ కొన్ని దేశాలకు గిట్టదు. అమెరికా,బ్రిటన్ వంటి దేశాలు రష్యాకు బద్ధ శత్రువులు. ఇటీవల కాలంలో రష్యా పట్ల స్నేహ వైఖరిని ప్రదర్శించినట్లు నటించిన ట్రంప్ తన దుర్బుద్ధిని చాటుకున్నారు. రష్యా కు భారత్ మరింత సన్నిహితంగా మెలగడం అమెరికాకు నచ్చడం లేదు. అమెరికాలో స్థిరపడ్డ భారతీయులు ట్రంప్ అధికారంలోకి రావడానికి కృషి చేసారు. ఎన్నికల తర్వాత అక్రమ వలస దారుల పేరుతో భారతీయులకు సంకెళ్ళు వేసి,యుద్ధ విమానాల్లో వారిని భారత్ కు పంపించి,ఘోరంగా అవమానించాడు. భారత్ ను ప్రశంసిస్తూ, మోడీ తన మిత్రుడంటూనే అమెరికా అధ్యక్షుడయ్యాక ట్రంప్ భారత్ కు వెన్నుపోటు పొడిచాడు. ట్రంప్ చేష్టలను తట్టుకోలేక అతని ఆప్తమిత్రుడైన ఎలాన్ మస్క్ కూడా ట్రంప్ ను అభిశంసించి,గద్దె దించాలని, జె డి వాన్స్ ను అధ్యక్ష స్థానంలో నిలబెట్టాలని ప్రయత్నించడం గమనార్హం. భారత్ విషయంలో కూడా ట్రంప్ ధోరణి సముచితంగా లేదు.

ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశంగా, అత్యధిక జనాభా గల దేశంగా, భారత్ తన సార్వభౌమత్వాన్ని,సమగ్రతను కాపాడు కోవడానికి ఎంతో కృషి చేస్తున్నది. ఈ క్రమంలో రష్యా భారత్ కు అన్ని విధాలా అండగా ఉంటున్నది. చైనా,పాకిస్తాన్, అజర్ బైజాన్, బంగ్లాదేశ్,టర్కీ వంటి దేశాలు భారత్ పట్ల అకారణ విద్వేషాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఒకప్పుడు ఇండో– చీనీ భాయ్ భాయ్ అంటూనే 1962 లో భారత్ తో యుద్ధానికి తలపడి,భారత్ భూభాగాలను ఆక్రమించి చైనా నమ్మక ద్రోహం చేసింది. టిబెట్ బౌద్ధ గురువు దలైలామా కు భారత్ ఆశ్రయమివ్వడమనే అంశంతో చైనా భారత్ తో యుద్ధానికి దిగిందనే వాదనలో పసలేదు. భారత్ లోని ఈశాన్య ప్రాంతాన్ని తమ అధీనంలోకి తెచ్చుకోవడమే లక్ష్యంగా నాడు చైనా యుద్ధం చేసింది. చికెన్ నెక్ గా పిలవబడుతున్న సిలిగురి కారిడార్ ను వివాదాస్పదం చేసి ఈశాన్య భారతాన్ని మింగేయడానికి డ్రాగన్ దేశం విస్తృతంగా ప్రయత్నిస్తున్నది. భారత భూభాగాలను తమవిగా పేర్లు మార్చుకుంటూ భౌగోళిక పటాలను సృష్టిస్తున్నది. పాక్ తో అంటకాగుతూ భారత్ సార్వభౌమత్వాన్ని ప్రశ్నిస్తున్నది. ఇక పాకిస్తాన్ విషయం వేరే చెప్పాల్సిన అవసరం లేదు.పాకిస్తాన్ స్వతంత్ర దేశంగా ఏర్పడినప్పటికీ, భారత్ ను ఇంకా ఉగ్రవాదంతో ఇబ్బందులకు గురిచేస్తున్నది.

భారత్ లో కాశ్మీర్ విలీనం రాజా హరిసింగ్ నేతృత్వంలో చట్టబద్ధంగా జరిగినా కాశ్మీర్ లోని కొంత భూభాగాన్ని పాక్ ఆక్రమించుకుంది. అదే పాక్ ఆక్రమిత కాశ్మీర్. పాక్ ఆక్రమిత కాశ్మీర్ కేవలం ఉగ్రవాదులకు నిలయం.ఇక్కడ నుండే ఉగ్రవాద కార్యకలాపాలను పాక్ కొనసాగిస్తూ,ఎల్.ఓ.సి వద్ద కాల్పులు జరుపుతూ,కవ్వింపు చర్యలకు పాల్పడుతూ , ఉగ్రవాదులను కాశ్మీర్ లోకి ప్రవేశపెట్టి, భారత్ లో అమాయకుల ప్రాణాలను బలితీసుకుంటున్నది. పహల్గాం దారుణ మారణ కాండకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్ కు బుద్ధి చెప్పింది. భారత్ ఆయుధ శక్తికి బెంబేలెత్తిన పాక్ కాల్పుల విరమణకు ప్రతిపాదన చేయడంతో భారత్ తాత్కాలికంగా శాంతించింది. అయినప్పటికీ పాక్ మరియు పాక్ కు వత్తాసు పలుకుతున్న శతృదేశాల కుయుక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవడానికి భారత్ తన మిత్ర దేశమైన రష్యాతో ఆయుధాల విషయంలో సంప్రదింపులు జరుపుతున్నది. అమెరికా కు భారత్ వైఖరి నచ్చడం లేదు. రష్యా– ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని ఆపలేని అమెరికా తానేదో భారత్ ను ట్రేడ్ డీల్ ద్వారా బెదిరించి,దారికి తెచ్చానని చెప్పడం విడ్డూరం.ఏది ఏమైనప్పటికీ వర్తమాన ప్రపంచం యుద్ధాల రూపంలో ఒక పెను సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న మాట వాస్తవం. ప్రపంచానికి పెద్దన్నలా వ్యవహరించే అమెరికా సమస్యను మరింత జటిలం చేస్తున్నది. డోనాల్డ్ ట్రంప్ మాటలు చేష్టలు యుద్ధాలను ఆపక పోగా, ఆయుధ వ్యాపారానికి యుద్ధాలను వాడుకుంటున్న దాఖలాలు కనబడుతున్నాయి. ఐక్యరాజ్య సమితితో పాటు, బాధ్యతాయుతంగా వ్యవహరించవలసిన కొన్ని దేశాలు ప్రస్తుత యుద్ధ సంక్షోభాన్ని నివారించడానికి ఎలాంటి కృషి చేయడం లేదు. ఇజ్రాయిల్– పాలస్తీనా, రష్యా– ఉక్రెయిన్, ఇండో– పాక్ ల మధ్య ఏర్పడిన తీవ్రమైన సంఘర్షణను తేలిగ్గా తీసుకోవడం ఆక్షేపణీయం.యుద్ధాలు– మారణహోమానికి చిహ్నాలని గుర్తించే విజ్ఞత కలగాలి.

# బిజినెస్

## భారీ నకిలీ పురుగుమందుల ముఠా గుట్టు రట్టు

భారీ స్థాయి నకిలీ పురుగుమందుల ముఠాలో కీలక నిందితుల్లో ఒకరైన రాజేంద్ర చెచానీ అలియాస్ రాజు చెచానీని తెలంగాణ పోలీసులు అరెస్టు చేశారు. 2025 మే 28న రాజేంద్రను రాజస్థాన్లోని చిత్తోర్గఢ్ జిల్లా బస్సీ గ్రామంలోని అతని ఫాంహౌస్లో, స్థానిక పోలీసుల సహాయంతో పట్టుకున్నారు. భారత వ్యవసాయ రంగంలో తీవ్ర స్థాయిలో పెరుగుతున్న నకిలీ పురుగుమందుల సమస్యను ఈ కేసు బైటపెట్టింది. ఇలాంటి నకిలీల వల్ల అమాయక రైతులు మోసపోతున్న ఉదంతాలు తరచుగా చోటు చేసుకుంటున్నాయి. అచ్చం సిసలైన బ్రాండ్లలాగా కనిపించే ప్యాకింగ్తో ఉండే ఈ నకిలీ రసాయనాల్లోని హానికరమైన లేదా ప్రభావం చూపని ముడిపదార్థాల వల్ల అనేక సందర్భాల్లో పంటలకు నష్టం వాటిల్లడం, దిగుబడులు తగ్గిపోవడం వంటి పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తాజా అరెస్ట్ అనేది, పలు రాష్ట్రాల్లో విస్తరించిన నకిలీ పురుగుమందుల సరఫరా వ్యవస్థను గణనీయంగా దెబ్బ తీసే అవకాశం ఉంది.చెచానీ గత ఏడేళ్లుగా అక్రమ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ, చట్టవిరుద్ధమైన నెట్వర్కు నడిపిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. భారత్లోని 11 పైగా రాష్ట్రాల్లో ఉన్న తన అనుచరుల ద్వారా నకిలీ పురుగు మందుల తయారీ, పంపిణీ కార్యకలాపాలను దేశవ్యాప్తంగా సాగిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి.




పేరొందిన ఆగ్రోకెమికల్ లేబుల్స్ గల నకిలీ ఉత్పత్తులను ఢిల్లీ, హర్యానా, రాజస్థాన్, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటకలోని తన విస్తృత నెట్వర్క్ ద్వారా అతను సరఫరా చేశాడు.
చెచానీకి బస్సీలో మహేశ్వరి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ పేరిట షాపు కూడా ఉన్నట్లు విచారణలో వెల్లడైంది. దేశవ్యాప్తంగా ప్యాకేజింగ్ మెటీరియల్స్ మరియు ఫినిష్డ్ నకిలీ ఉత్పత్తులను పంపిణీ చేస్తున్న కీలక సరఫరాదారుగా అతనిపై ఆరోపణలు ఉన్నాయి.

## ఆర్బ్ ఎనర్జీ నుండి బెర్గెన్ పైప్ సపోర్ట్స్ కు సోలార్ విద్యుత్

తిరుపతి : ఆర్బ్ ఎనర్జీ ("ఆర్బ్") ఆంధ్రప్రదేశ్లోని తిరుపతిలోని శ్రీసిటీలోని బెర్గెన్ పైప్ సపోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్లో 700-కిలోవాట్ల రూఫ్టాప్ సోలార్ సిస్టమ్ను (2023 సంవత్సరంలో దశ 1గా 350 కిలోవాట్స్ మరియు ఇప్పుడు దశ 2గా మరో 350 కిలోవాట్స్ జోడించబడింది) విజయవంతంగా ఇన్స్టాల్ చేసి ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ఇన్స్టాలేషన్ 'బెర్గెన్ పైప్ సపోర్ట్స్' ఫ్యాక్టరీ విద్యుత్ అవసరాలను తీర్చడానికి సౌరశక్తిని ఉపయోగించడం ద్వారా సంవత్సరానికి 10 లక్షల యూనిట్లకు పైగా విద్యుత్ను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది.
"బెర్గెన్ పైప్ వారి 700 కిలోవాట్ల రూఫ్టాప్ సోలార్ సిస్టమ్ను రూపొందించడానికి, సరఫరా చేయడానికి మరియు ఇన్స్టాల్ చేయడానికి ఎంపిక చేసిన ఆర్బ్ ఎనర్జీకి మద్దతు ఇవ్వడం మాకు చాలా సంతోషంగా ఉంది.
ఆర్బ్ ఎనర్జీ యొక్క రూఫ్టాప్ సోలార్ సిస్టమ్ ఇప్పుడు బెర్గెన్ పైప్ సపోర్ట్స్ వారి పగటిపూట విద్యుత్ అవసరాలలో దాదాపు 60% తగ్గించడానికి సహాయపడుతుంది మరియు క్లీన్, గ్రీన్ సోలార్ ఎనర్జీకి మారే శక్తిపై ఇతరులకు ఒక ఉదాహరణగా నిలుస్తుంది" అని తమిళనాడులోని ఆర్బ్ ఎనర్జీ యొక్క పివి ప్రాజెక్ట్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ బాల విఘ్నేశ్వరన్ ఎం అన్నారు.
రూఫ్టాప్ సోలార్ సాధారణంగా వాణిజ్య మరియు పారిశ్రామిక వినియోగదారులకు 3 నుండి 4 సంవత్సరాల చెల్లింపును అందిస్తుంది, ఆ తర్వాత సౌరశక్తి సమర్థవంతంగా ఉచితం. అన్ని వాణిజ్య మరియు పారిశ్రామిక వినియోగదారులకు రూఫ్టాప్ సోలార్ను మరింత సరసమైనదిగా చేయడానికి, ఆర్బ్ 5 సంవత్సరాల వరకు దాని స్వంత ఇన్-హౌస్, కొలేటరల్-ఫ్రీ సోలార్ ఫైనాన్స్ను అందిస్తుంది.

## తెలుగు రాష్ట్రాలలో షిప్ రాకెట్ యాత్ర 2025




హైదరాబాద్: భారతదేశపు అగ్రగామి ఈ-కామర్స్ ఎనేబుల్మెంట్ ప్లాట్ఫాం షిప్రాకెట్, తమ ఆన్లైన్ వ్యాపారాలను మరింతగా విస్తరించుకునేందుకు ప్రాంతీయంగా ఎంఎస్ఎంఈ వర్తకులకి అవసరమైన సాధనాలు, సాంకేతికతను సమకూర్చే విధంగా హైదరాబాద్లో షిప్రాకెట్ యాత్ర 2025ని నిర్వహించింది. పరిశ్రమ దిగ్గజాలు, ఔత్సాహిక వ్యాపారవేత్తలు, కీ ఒపీనియన్ లీడర్లు (కేవోఎల్), ఆవిష్కర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ-కామర్స్ను ఉపయోగించుకుని ఎంఎస్ఎంఈలు దేశీయంగా, అంతర్జాతీయంగా వృద్ధి అవకాశాలను ఏ విధంగా అందిపుచ్చుకోవచ్చనే అంశంపై చర్చించారు.
"డిజిటల్ ఆన్బోర్డింగ్, ఆర్డర్ ఫుల్ఫిల్మెంట్ నుంచి కస్టమర్ ఎక్స్పీరియన్స్, వ్యాపార విస్తరణ వరకు ఈ-కామర్స్ ప్రస్థానంలోని ప్రతి దశలోనూ భారత ఎంఎస్ఎంఈలకు గణనీయంగా సవాళ్లు ఎదురవుతుంటాయి.
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్లోని కీలక వృద్ధి మార్కెట్ల ప్రాధాన్యతను షిప్రాకెట్ యాత్ర 2025 %-% హైదరాబాద్ చాప్టర్ తెలియజేస్తుంది. ప్రాంతీయంగా మా విక్రేతల అసాధారణ వృద్ధి గాథలు, ఈ-కామర్స్ ఎనేబుల్మెంట్ పోషిస్తున్న కీలక పాత్రను తెలియజేస్తాయి. కస్టమర్ల దృష్టిని ఆకర్షించేందుకు, వారికి మెరుగైన అనుభూతిని కల్పించేందుకు, నిలకడగా వృద్ధి సాధించందుకు తోడ్పడే ప్రొప్రైటరీ టెక్నాలజీని, అధునాతన సాధనాలను వ్యాపార సంస్థలకు సమకూర్చేందుకు మేము కట్టుబడి ఉన్నాం" అని షిప్రాకెట్ సీఈవో (డొమెస్టిక్ షిప్పింగ్) అతుల్ మెహతా తెలిపారు.

## హైదరాబాద్లో క్వాంటం ఎనర్జీ ఈవీ తయారీ కేంద్రం



హైదరాబాద్ : హైదరాబాద్కు చెందిన ఎలక్ట్రిక్ వాహనాల స్టార్టప్, క్వాంటం ఎనర్జీ లిమిటెడ్, హైదరాబాద్లోని ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ సమీపంలోని మహేశ్వరంలో తన అత్యాధునిక తయారీ సౌకర్యాన్ని విస్తరించినట్లు ప్రకటించింది. ఈ సౌకర్యాన్ని ఈ ప్రాంతంలో గణనీయమైన ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుంది మరియు పరిశుభ్రమైన మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పరిశ్రమలకు కేంద్రంగా మారాలనే తెలంగాణ దార్శనికతకు దోహదం చేస్తుంది.
క్వాంటం ఎనర్జీ మేనేజింగ్ డైరెక్టర్ చక్రవర్తి చుక్కపల్లి మాట్లాడుతూ, "మహేశ్వరంలో మా తయారీ సౌకర్యం విస్తరణ క్వాంటం ఎనర్జీ ప్రయాణంలో ఒక నిర్వచించదగిన మైలురాయి. భారతదేశంలో ఎలక్ట్రిక్ మొబిలిటీ విప్లవం వేగం పుంజుకుంటున్నందున, సాంకేతికంగా అభివృద్ధి చెందిన మరియు పర్యావరణ బాధ్యత కలిగిన అధిక-నాణ్యత, శక్తి-సమర్థవంతమైన ద్విచక్ర వాహనాలను అందించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ నికర-సున్నా సౌకర్యం పరిశుభ్రమైన భవిష్యత్తు కోసం మా దార్శనికతను మరియు మా పర్యావరణ అనుకూల వినియోగదారులకు పచ్చని గ్రహం యొక్క మా వాగ్దానాన్ని సూచిస్తుంది". అన్నారు.
తెలంగాణ ఆవిష్కరణలకు సారవంతమైన నేలగా ఉంది మరియు ఈవీ పర్యావరణ వ్యవస్థలో దాని పెరుగుతున్న నాయకత్వానికి దోహదపడటం మాకు గర్వకారణం.

## హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఇంక్యుబేషన్ కేంద్రం

భారతదేశంలో తన పరిశోధన, అభివృద్ధి ఆవిష్కరణల గణనీయ విస్తరణను సూచించేలా నేడిక్కడ హైదరాబాద్లో తన అత్యాధునిక సాఫ్ట్వేర్ ఇంక్యుబేషన్ సెంటర్ను ప్రారంభించినట్లు ఎస్సీఎస్టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రకటించింది.
ఈ సందర్భంగాఎస్సీఎస్టెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ, ఎండీ సుజిత్ పటేల్ మాట్లాడుతూ, మా హైదరాబాద్ కేంద్రం ప్రారంభం భారతదేశంలో డీప్-టెక్ ఆవిష్కరణలను అందరికీ అందుబాటు లోకి తీసుకు రావాలనే మా ఆశయాన్ని సాకారం చేసుకునే దిశగా ఒక నిర్ణయాత్మక అడుగు.
సంవత్సరాలుగా ఎస్సీఎస్ టెక్ సేవ ఆధారిత సంస్థ నుండి ప్లాట్ఫామ్ ఆధారిత డిజిటల్ పరివర్తనకు దోహదపడే సంస్థగా పరిణామం చెందింది. కస్టమర్ అవగాహన, అధునాతన డిజిటల్ సామర్థ్యాల కోసం డిమాండ్ పెరిగేకొద్దీ, ఈ కేంద్రం తాజా ఆలోచనలను పెంపొందించడంలో, వాటిని వాస్తవ ప్రపంచ అనువర్తనాల్లోకి అనువదించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మౌలిక సదుపాయాలు, నైపుణ్యం, పెట్టుబడిని ఒకే పైకప్పు కిందకు తీసుకువచ్చే లాంచ్ప్యాడ్ను అందించడానికి మేం గర్విస్తున్నాం" అని అన్నారు.
టెక్ అనేది సిస్టమ్ ఇంటిగ్రేషన్ మరియు డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్లో ప్రత్యేకత కలిగిన విశ్వసనీయ సాంకేతిక భాగస్వామి.

# నాలుగో రోజూ లాభాల్లో సూచీలు

## సెన్సెక్స్ 256 పాయింట్లు, నిఫ్టీ 100 పాయింట్లు చొప్పున లాభం



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. రెపోరేటును 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ ఆర్బీఐ తీసుకున్న నిర్ణయం సూచీలకు బూస్ట్ ఇచ్చింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్ రాణించాయి. దీనికితోడు భారత్- అమెరికా మధ్య వాణిజ్య చర్చల్లో పురోగోతి, అమెరికాలో మెరుగైన జాబ్ డేటా, అమెరికా- చైనా మధ్య జరగబోయే వాణిజ్య చర్చల్లో సానుకూల నిర్ణయం వెలువడవచ్చున్న అంచనాలు ఇందుకు తోడయ్యాయి. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ 25,100 ఎగువన స్థిరపడింది.
అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో ఉదయం 82,574.55 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,188.99) లాభాల్లో ప్రారంభమైన సెన్సెక్స్.. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 82,669 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 256.22 పాయింట్ల లాభంతో 82,445.21 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 100 పాయింట్లు లాభంతో 25,103.20 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.63గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎటర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 66 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. ఔన్సు బంగారం ధర 3340 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## కలకత్తా ఐఐఎం 3 బిజినెస్ మేనేజ్మెంట్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ 1వ బ్యాచ్



ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ కలకత్తా , టైమ్స్ప్రోతో కలిసి, దాని ప్రధాన ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ ఇన్ బిజినెస్ మేనేజ్మెంట్ యొక్క 31వ బ్యాచ్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. 12 నెలల బ్లెండెడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్ అనుభవజ్ఞులైన నిపుణులను సమకాలీన వ్యాపార సిద్ధాంతాన్ని వాస్తవ ప్రపంచ అనువర్తనంతో కలపడం ద్వారా కార్యాచరణ పాత్రల నుండి వ్యూహాత్మక నాయకత్వంలోకి మారడానికి వీలు కల్పిస్తుంది.
ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ ఇన్ బిజినెస్ మేనేజ్మెంట్ ఆర్థిక, నియంత్రణ మరియు సామాజిక-రాజకీయ సందర్భాలలో సంక్లిష్టమైన వ్యాపార నమూనాలను విశ్లేషించే సామర్థ్యాన్ని అభ్యాసకులకు అందిస్తుంది. ఇది అభ్యాసకులను సాంప్రదాయ అంచనాలను ప్రశ్నించడానికి, వినూత్న ఆలోచనను స్వీకరించడానికి మరియు భవిష్యత్తును చూసే మనస్తత్వాన్ని పెంపొందించడానికి సవాలు చేస్తుంది. బృందాలను నిర్వహించడానికి, వనరులను ఆప్టిమైజ్ చేయడానికి మరియు సంస్థాగత పరివర్తనకు నాయకత్వం వహించడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకుంటూ విమర్శనాత్మక ఆలోచన, చురుకైన నాయకత్వం మరియు వ్యూహాత్మక నిర్ణయం తీసుకోవడాన్ని ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది.
ఐఐఎం కలకత్తా ప్రోగ్రామ్ డైరెక్టర్ ప్రొఫెసర్ మేఘ శర్మ మాట్లాడుతూ, "%×%ఐఐఎం కలకత్తాలో, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న మరియు లోతైన వ్యూహాత్మక అవగాహనలో పాతుకుపోయిన నాయకత్వాన్ని పెంపొందించడమే మా లక్ష్యం. బిజినెస్ మేనేజ్మెంట్లో ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రామ్ ఈ దార్శనికతను ప్రతిబింబిస్తుంది. ఇది నిపుణులు తమ ప్రస్తుత డొమైన్లను దాటి వెళ్లడానికి మరియు వేగంగా మారుతున్న వ్యాపార వాతావరణంలో విజయం సాధించడానికి అవసరమైన సామర్థ్యాలను నిర్మించుకోవడానికి వీలు కల్పిస్తుంది." అన్నారు.

# దుబాయ్ పర్యాకానికి విరాట్ కోహ్లీ

## అనుష్క శర్మ ప్రచారం



దుబాయ్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకానమీ అండ్ టూరిజం లో భాగమైన దుబాయ్ కార్పొరేషన్ ఫర్ టూరిజం అండ్ కామర్స్ మార్కెటింగ్ , విరాట్ కోహ్లీ మరియు అనుష్క శర్మ నటించిన తన కొత్త ప్రచారాన్ని – 'దుబాయ్, రెడీ ఫర్ ఎ సర్ప్రైజ్'ను ఆవిష్కరించింది. ఇటీవలి సంవత్సరాలలో అనేక సందర్భాలలో దుబాయ్ను సందర్శించిన విరాట్ మరియు అనుష్క నగరంతో వ్యక్తిగత సంబంధాన్ని పంచుకున్నారు, ఇది వారి మొట్టమొదటి గమ్యస్థాన-కేంద్రీకృత సహకారాన్ని ప్రారంభించడానికి వారిని ప్రేరేపిస్తుంది. ఈ మైలురాయి భాగస్వామ్యం యొక్క మొదటి దశను సూచిస్తూ, ఈ ప్రచారానికి కేంద్రంగా ఉన్న ఈ చిత్రం దుబాయ్ను అన్ని ప్రయాణికులకు సరైన గమ్యస్థానంగా హైలైట్ చేస్తుంది, విరాట్ మరియు అనుష్క నగరం యొక్క విభిన్న అనుభవాలను అన్వేషిస్తూ అనేక ఆశ్చర్యకరమైన విషయాలను ఆవిష్కరిస్తారు. ఈ చిత్రం ప్రేక్షకులను కనుగొనడానికి ఇంకా ఏమైనా ఉందా అని ఆశ్చర్యపరిచే ఆసక్తికరమైన మలుపుతో ముగుస్తుంది.
దుబాయ్ యొక్క చిరకాల స్నేహితులుగా, విరాట్ మరియు అనుష్కల గమ్యస్థానం పట్ల వారి అభిమానం తెరపై సహజంగానే కనిపిస్తుంది, వారు దాచిన మూలల్లో తిరుగుతూ, కలిసి నవ్వుతూ, నగరం యొక్క ఆత్మను కొత్త మరియు ఆశ్చర్యకరమైన మార్గాల్లో వెల్లడించే అనుభవాలను అన్వేషిస్తారు మరియు కనుగొంటారు. ప్రపంచంలోని ఎత్తైన 360-డిగ్రీల అనంత కొలను నుండి దుబాయ్ స్కైలైన్ను ఆరాధించే సన్నిహిత క్షణం అయినా లేదా అద్భుతమైన బీచ్లపై పారాసెయిలింగ్ యొక్క థ్రిల్ అయినా, ప్రచార చిత్రం దుబాయ్లోని ఒక వైపును ప్రదర్శిస్తుంది, వారిలాంటి అనుభవజ్ఞులైన సందర్శకులు కూడా ఆశ్చర్యకరంగా భావిస్తారు.
విరాట్ ఇమాట్లాడుతూ "దుబాయ్ నాకు మరియు అనుష్కకు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంది –. మేము దిగిన క్షణం, రుచుల నుండి శక్తి వరకు ప్రతిదీ సరిగ్గా అనిపిస్తుంది. నాకు ఇష్టమైన చోలే భటురే కూడా ఇక్కడ అంతే రుచిగా ఉంటుంది! కానీ మమ్మల్ని ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే నగరం ఎలా సుపరిచితంగా అనిపిస్తుందో, కానీ ఎల్లప్పుడూ కొత్తదనాన్ని అందిస్తుంది. అది సాహసం అయినా, దిబ్బలలో ప్రశాంతమైన క్షణాలు అయినా, లేదా బీచ్లో పరిపూర్ణ ప్లేజాబితాకు అనుగుణంగా అయినా, అందరికీ ఎల్లప్పుడూ ఏదో ఒకటి ఉంటుంది. ఈ ప్రచారం నగరాన్ని కొత్త కళ్ళతో చూడటానికి మాకు వీలు కల్పించింది మరియు ఇతరులు కూడా అదే చేస్తారని మేము వేచి ఉండలేము." అన్నారు.
అనుష్క మాట్లాడుతూ "దుబాయ్కి ప్రతి సందర్శన ఒక కొత్త ఆవిష్కరణలా అనిపిస్తుంది. అది పని కోసం అయినా, లేదా స్నేహితులతో ఉండటానికి అయినా, నగరం మిమ్మల్ని ఉత్తమ మార్గాల్లో ఆశ్చర్యపరుస్తుంది. ఇది ఒక వెచ్చని నగరం, చాలా ఓదార్పునిస్తుంది కానీ చాలా ఉత్తేజకరమైనది మరియు ఎల్లప్పుడూ అన్వేషించడానికి కొత్తది ఏదో ఉంటుంది. థ్రిల్లింగ్ సాహసాల నుండి ఊహించని క్షణాల వరకు, దుబాయ్ ప్రతి మానసిక స్థితి మరియు ప్రతి అవసరానికి సరిపోయే మార్గాన్ని కలిగి ఉంది. దుబాయ్తో ఈ సహకారంలో భాగం కావడం మరియు నగరంతో ప్రేమలో పడటానికి తాజా, అసాధారణ అనుభవాలు మరియు వ్యక్తిగతీకరించిన మార్గాలను కనుగొనడం

# దుబాయ్ రెస్టారెంట్లలో కొత్త సీజనల్ రుచులు



దుబాయ్ ఉత్సాహభరితమైన పాక దృశ్యం అభివృద్ధి చెందుతూనే ఉంది – కాలానుగుణ పదార్థాలను సాంస్కృతిక నైపుణ్యం మరియు ప్రపంచ ఆవిష్కరణలతో మిళితం చేస్తుంది. శక్తి వైద్యం చుట్టూ రూపొందించబడిన మైండ్ఫుల్ మెనూల నుండి ప్రయాణం మరియు సంప్రదాయం ద్వారా ప్రేరణ పొందిన సమకాలీన ఇటాలియన్ విందుల వరకు, ఈ రెస్టారెంట్లు కేవలం భోజనం కంటే ఎక్కువ అందిస్తున్నాయి – అవి ఒక అనుభవాన్ని అందిస్తున్నాయి.
శరీరం మరియు ఆత్మను పోషించడంపై దృష్టి సారించే కొత్త మొక్కల ఆధారిత మెనూను తామా , పరిచయం చేస్తుంది. అధిక-వైబ్రేషనల్ పదార్థాలతో రూపొందించబడిన ఈ మెనూ చక్రాలను తిరిగి అమర్చడం మరియు లోతైన పోషణను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. చక్ర బౌల్స్ నుండి – బీట్రూట్ %ఽ% అడవి వేపతో రూట్ చక్ర బౌల్, ఖిచ్డి మరియు టెంపే నూడుల్స్ వంటి శక్తి-సమలేఖన వంటకాలను కలిగి ఉన్నతామా , యొక్క సమర్పణలు మైండ్ఫుల్ డైనింగ్ అనుభవాన్ని ప్రోత్సహిస్తాయి. పానీయాల మెనూలో హై వైబ్రేషనల్ స్మూతీలు, ఆయుర్వేద ఆచారాలు నిమ్మరసం మరియు సెరిమోనియల్ కోకో ఉన్నాయి, ఇవి ఆధ్యాత్మిక సమతుల్యతను మరింత మెరుగుపరుస్తాయి. మీరు ఆత్మీయమైన భోజనం కోసం చూస్తున్నా లేదా రీసెట్ చేయడానికి స్థలం కోసం చూస్తున్నా, తామా , ఉద్దేశపూర్వక పోషణ కోసం ఒక అభయారణ్యం అందిస్తుంది.
ఈ ప్రాంతంలోని మొట్టమొదటి మహిళా నేతృత్వంలోని మిచెలిన్-ఎంపిక రెస్టారెంట్ అయిన ఫి'లియా, ఇటలీ అంతటా ఆమె ప్రయాణాల నుండి ప్రేరణ పొంది చెఫ్ సెలియా స్టోక్లిన్ రూపొందించిన కొత్త ఎ లా కార్టే మెనూను ఆవిష్కరించింది. ఈ మెనూ ఇటలీలోని విభిన్న ప్రాంతాల ద్వారా డైనర్లను ఇంద్రియ సాహసయాత్రకు తీసుకెళుతుంది, ప్రియమైన రుచులను సమకాలీన మలుపులతో మిళితం చేస్తుంది. ఫ్రిట్టో మిస్టో, పోల్పెట్ మరియు క్రూడో డి సాల్మోన్ వంటి క్లాసిక్లతో ప్రారంభించి, సిసిలియన్ టాగ్లియోలిని అల్ లిమోన్ లేదా క్షీణించిన మాఫాల్డిన్ అల్ టార్టుఫో వంటి చేతితో తయారు చేసిన పాస్తాలను ఆస్వాదించే ముందు. ఫి'లియా పిజ్జాలు సలామే ఇ పర్మిజియానో నుండి గ్రామీణ కాల్జోన్ మరియు బ్రెసోలా ఇ బుర్రటా వరకు సంప్రదాయానికి నిదర్శనం.
ఫి'లియా గెలాటో మరియు టోర్టా డెల్లా మమ్మా వంటి ఆహ్లాదకరమైన డెజర్ట్తో ముగుస్తుంది.
మే 9 నుండి 25 వరకు దుబాయ్ రెస్టారెంట్ వీక్ సందర్భంగా మెనూ. ఒక్కొక్కరికి AED 250 కి, అతిథులు సీజర్ సలాడ్ విత్ సెసినా, బ్లాక్ అంగస్ స్టీక్ టార్టేర్ మరియు సెడార్ వుడ్ రోస్టెడ్ నార్వేజియన్ సాల్మన్ వంటి సిగ్నేచర్ వంటకాలను ఆస్వాదించవచ్చు. ప్రధాన కోర్సు ఎంపికలలో %ఖూణాూ% ప్రైమ్ బ్లాక్ అంగస్ స్ట్రిప్లోయిన్ మరియు వైల్డ్ మష్రూమ్ రావియోలీ విత్ ట్రఫుల్, తరువాత ఆపిల్ టార్టే టాటిన్ మరియు చాక్లెట్ బ్లిస్ వంటి ఆహ్లాదకరమైన డెజర్ట్లు ఉన్నాయి. దుబాయ్ మెరీనా యొక్క అద్భుతమైన వీక్షణలతో ఈ పాక అనుభవాన్ని ఆస్వాదించండి.


## ఫస్ట్ ఓఏటి గా ఆసియా క్రూయిజ్

హైదరాబాద్: భారతీయ ప్రయాణికులు క్రూయిజ్ వెకేషన్లను కనుగొనే మరియు బుక్ చేసుకునే విధానాన్ని పునర్నిర్మించడానికి, ఆసియా క్రూయిజ్-ఫస్ట్ ఆన్లైన్ ట్రావెల్ ఏజెన్సీ ఇంట్ 2 క్రూయిజ్, అధికారికంగా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. 50 సంవత్సరాలకు పైగా ప్రపంచ అనుభవంతో క్రూయిజ్ పరిశ్రమ అనుభవజ్ఞులచే నిర్మించబడిన ఈ ప్లాట్ఫారమ్, తరచుగా సంక్లిష్టంగా మరియు ప్రాప్యత చేయలేనిదిగా భావించే వర్గానికి సౌలభ్యం, పారదర్శకత మరియు స్థోమతను తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.
భారతీయ కుటుంబాలు, యువ అన్వేషకులు మరియు బహుళ-తరాల ప్రయాణికులలో క్రూయిజ్ వెకేషన్లు వేగంగా ఊపందుకుంటున్నాయి, అయినప్పటికీ ప్రణాళిక చాలా విచ్ఛిన్నంగా ఉంది, తరచుగా క్రూయిజ్, విమానాలు, హోటళ్ళు, వీసాలు మరియు విహారయాత్రల కోసం ప్రత్యేక బుకింగ్లు అవసరం. ఇంట్ 2 క్రూయిజ్ఈ సమస్యను అన్ని ప్రధాన క్రూయిజ్ లైన్ల నుండి ప్రత్యక్ష ఎం ఎస్ సి క్రూయిజ్లు, కోస్టా, అమా వాటర్వేస్, వైకింగ్ రివర్ క్రూయిజ్లు మరియు డిస్నీ క్రూయిజ్ లైన్ వంటి డిజిటల్ ప్లాట్ఫామ్లు వినియోగదారులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రూయిజ్ లైన్లలో షిప్లు, ప్రయాణ ప్రణాళికలు మరియు రియల్-టైమ్ ధరలను పోల్చడానికి వీలు కల్పిస్తాయి. ఇంట్ 2 క్రూయిజ్ ఇఎంఓ అకాన్షా అగర్వాల్ మాట్లాడుతూ, "నేటి భారతీయ ప్రయాణికులు నమ్మకంగా, డిజిటల్గా అవగాహన కలిగి ఉన్నారు మరియు చిరస్మరణీయ అనుభవాల కోసం చూస్తున్నారు. కానీ క్రూయిజ్ బుకింగ్ విచ్ఛిన్నమై తరచుగా అధికంగా ఉంటుంది. ఇంట్ 2 క్రూయిజ్ తో, మేము ఒత్తిడిని తొలగించే మరియు ప్రణాళిక ప్రక్రియకు ఆనందాన్ని జోడించే సజావుగా, ఎండ్-టు-ఎండ్ ప్లాట్ఫామ్ను నిర్మించాము. ఇది క్రూయిజ్ బుకింగ్, అది ఎలా ఉండాలో, సరళమైనది, పారదర్శకమైనది మరియు నిపుణుల మద్దతుతో ఉంటుంది."

## సిఎన్సిఎఫ్ కుబేకాన్ + క్లౌడ్ నేటివ్కాన్ ఇండియా

హైదరాబాద్ : క్లౌడ్-నేటివ్ సాఫ్ట్వేర్ కోసం స్థిరమైన పర్యావరణ వ్యవస్థలను నిర్మించే క్లౌడ్ నేటివ్ కంప్యూటింగ్ ఫౌండేషన్ (సిఎన్సిఎఫ్ ), కుబేకాన్ ం క్లౌడ్ నేటివ్కాన్ ఇండియా 2025 కోసం కీలకోపన్యాసకులను మరియు కాన్ఫరెన్స్ సెషన్లను ప్రకటించింది. ఆగస్టు 6-7, 2025న హైదరాబాద్లో జరగనున్న ఈ కార్యక్రమం, ప్రముఖ ఓపెన్ సోర్స్ మరియు క్లౌడ్ స్థానిక కమ్యూనిటీల నుండి అడాప్టర్లు మరియు సాంకేతిక నిపుణులను ఒకచోట చేర్చుతుంది.
కుబేకాన్ ం క్లౌడ్ నేటివ్కాన్ ఇండియ షెడ్యూల్ను ఇన్ఫ్రాక్లౌడ్ టెక్నాలజీస్కు చెందిన అతుల్ ప్రియ శర్మ మరియు 55 మంది కమ్యూనిటీ సభ్యులతో కూడిన ప్రోగ్రామ్ కమిటీకి నాయకత్వం వహించిన జెడ్స్కేలర్కు చెందిన భవానీ ఇందుకూరి కలిసి క్యూరేట్ చేశారు.
" క్లౌడ్ నేటివ్ టాలెంట్కు కేంద్రంగా భారతదేశం అభివృద్ధి చెందుతుంది. జ్ఞానాన్ని పంచుకోవడానికి రెండవ వార్షిక కుబేకాన్ ం క్లౌడ్ నేటివ్ కాన్ ఇండియా కోసం ఈ రంగం లోని ప్రముఖులను మళ్ళీ ఒకచోట చేర్చడానికి మేము ఆసక్తిగా ఉన్నాము" అని సిఎన్సిఎఫ్ సిటీఓ క్రిస్ అనిస్జిక్ అన్నారు. "ఈ సంవత్సరం లైనప్ సిఎన్సిఎఫ్ ప్రాజెక్టులకు నాల్గవ అతిపెద్ద ప్రాంతీయ సహకారిగా కమ్యూనిటీ యొక్క వేగాన్ని ప్రతిబింబిస్తుంది . డెవలపర్ వేగాన్ని విస్తరింప చేయడానికి, క్లౌడ్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం చేయడానికి మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లో పోటీతత్వాన్ని కొనసాగించడానికి చూస్తున్న సంస్థలకు నిజమైన వ్యాపార విలువను అందిస్తుంది" అని అన్నారు.

## మార్కెట్ లోకి ఆడి ఇండియా ఏ4 సిగ్నేచర్ ఎడిషన్



ముంబై, : ఆడి, జర్మనీలోని ప్రముఖ లగ్జరీ ఆటోమొబైల్ బ్రాండ్, తన క్లాసిక్ సెడాన్కు ప్రీమియం ఆకర్షణను కలిపిన ఆడి A4 సిగ్నేచర్ ఎడిషన్ విడుదలను ప్రకటించింది. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేకమైన డిజైన్ చేర్పులతో ఈ ఎడిషన్ను తీర్చిదిద్దారు.
సిగ్నేచర్ ఎడిషన్లో ఉన్న ప్రత్యేకతలు: సొగసైన ఆడి రింగ్స్ ఎంట్రీ LED ల్యాంప్స్, ఆకర్షణీయమైన ఆడి రింగ్స్ డెకాల్స్, డైనమిక్ వీల్ హబ్ క్యాప్స్, ఇవి అన్ని కలిసివిశిష్ట దృశ్య ఉనికిని సృష్టిస్తాయి. ఈ సిగ్నేచర్ ఎడిషన్, ప్రీమియం లుక్ మరియు నాజూకైన ఆవిష్కరణల సమ్మేళనంతో ప్రత్యేక వ్యక్తిత్వాన్ని కోరుకునే వినియోగదారులను లక్ష్యంగా చేసుకుంది. అందరి దృష్టిని ఆకర్షించేలా, లగ్జరీకి కొత్త ప్రమాణాలు ఏర్పాటు చేస్తూ ఇది రూపుదిద్దుకుంది. ఆడి A4 సిగ్నేచర్ ఎడిషన్ ప్రారంభ ధర రూ. 57,11,000 (ఎక్స్-షోరూమ్). ఆడి ఇండియా హెడ్ ఇ బల్బీర్ సింగ్ ధిల్లాన్, మాట్లాడుతూ "మా లైనప్లో అత్యధికంగా అమ్ముడయ్యే సెడాన్లలో ఆడి ఏ 4 ఒకటి. ఇది డైనమిక్ పనితీరు మరియు శ్రేణిగతమైన డిజైన్ను సమపాళ్లలో సమ్మేళనం చేస్తుంది. ఇప్పుడు సిగ్నేచర్ ఎడిషన్ విడుదల ద్వారా, మేము మా వినియోగదారులకు మరింత ప్రత్యేకమైన, వ్యక్తిగతతకు దోహదపడే వేరియంట్ను అందిస్తున్నాము. ఇది బెస్పోక్ స్టైలింగ్ ఎలిమెంట్లతో ఆడి ఏ4 యొక్క ప్రీమియం అప్పీల్ను మరింతగా మెరుగుపరుస్తుంది. చక్కని డిజైన్ను, విలువను గుర్తించే వినియోగదారులకు ఎ ఇంకా, వాహన ఎంపిక ద్వారా వారి వ్యక్తిత్వాన్ని వెల్లడించాలనుకునే వారి కోసం ఎ ఈ ఎడిషన్ ప్రత్యేకంగా రూపుదిద్దుకుంది." అన్నారు.


## హెచ్ సిఎల్ టెక్ అధ్యయనం ఆవిష్కరణ

డిజిటల్ పరివర్తన ఇకపై ఐచ్ఛికం కాని ప్రపంచంలో, కొత్త పరిశోధన, హెచ్ సిఎల్ టెక్ తాజా పరిశోధన ది బ్లూప్రింట్ టు ఏఐ-లీడ్ ఆపరేటింగ్ మోడల్: మాస్టరింగ్ ది ఆర్ట్ ఆఫ్ ఇంజనీరింగ్ వాల్యూ ఎట్ వెలాసిటీ, ప్రొడక్ట్-అలైన్డ్ ఆపరేటింగ్ మోడల్స్ భవిష్యత్తు-సిద్ధంగా ఉన్న సంస్థలకు బ్లూప్రింట్గా ఎలా మారుతున్నాయో వెల్లడించింది. ఈ పరిశోధన యుఎస్ , యూరప్ మరియు ఆసియా-పసిఫిక్ అంతటా 550 మంది సీనియర్ %ఖ% మరియు వ్యాపార నిర్ణయాధికారులను సర్వే చేసింది. "ఉత్పత్తి-సమలేఖన ఆపరేటింగ్ మోడల్, ఉమ్మడి దృక్పథం చుట్టూ బృందాలను ఒకచోట చేర్చి, క్రాస్-ఫంక్షనల్ సహకారాన్ని ప్రోత్సహిస్తుంది మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచుతుంది. ఈ విధానం సంస్థలను సమర్థవంతంగా ఆవిష్కరించడానికి మరియు కస్టమర్-కేంద్రీకృత ఫలితాలను సాధించే అవకాశాలను పెంచడానికి వీలు కల్పిస్తుంది" అని హెచ్ సిఎల్ టెక్ డైవర్సిఫైడ్ ఇండస్ట్రీస్, యూరప్ మరియు ఆఫ్రికా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ ఆశిష్ కుమార్ గుప్తా అన్నారు.

## 14 కొత్త నగరాల్లో రాపిడో సేవలు

భారతదేశంలోని ప్రముఖ రైడ్షైలింగ్ ప్లాట్ఫారమ్ అయిన రాపిడో, ఆంధ్రప్రదేశ్లో తన కార్యకలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా, 14 కొత్త నగరాల్లో బైక్ టాక్సీ మరియు ఆటో సేవలను ప్రారంభించింది. ఒంగోలు, విజయనగరం, ఏలూరు, మదనపల్లె, మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం, భీమవరం, గుడివాడ, నరసరావుపేట, నంద్యాల, తెనాలి, తాడేపల్లిగూడెం మరియు తాడిపత్రి నగరాల్లో ఈ వ్యూహాత్మక విస్తరణతో, రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ ఆధారిత మొబిలిటీ సేవలను అందిస్తున్నది. ఈ కీలకమైన మైలురాయి ద్వారా, రాపిడో ఆంధ్రప్రదేశ్లో సౌకర్యవంతమైన, సరసమైన మరియు అందుబాటులో ఉండే ప్రథమ మరియు తుదిమైల రవాణా కోసం వినియోగదారుల ఆదరణ పొందుతున్న ప్రముఖ ప్లాట్ఫారమ్గా తన స్థానాన్ని మరింత బలపరిచింది. ఇది దేశవ్యాప్తంగా 500 నగరాల్లో సేవలు విస్తరించాలని రాపిడో లక్ష్యంగా పెట్టుకున్న దిశలో ముందుగడ స్థానిక రవాణా వ్యవస్థలను రూపుమాపడంలో సంస్థ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుంది.

సూర్య
విజయవాడ
మంగళవారం
10 జూన్ 2025

# 479 డ్రోన్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడ్డ రష్యా

**యుద్ధంలోనే అతిపెద్ద డ్రోన్ దాడి**

గాజా : తమ వాయుసేన స్థావరాలపై ఉక్రెయిన్ దాడులు చేసిన నాటి నుంచి రష్యా మరింత కఠినంగా స్పందిస్తోంది. తాజాగా ఈ మూడేళ్ల యుద్ధంలో ఎన్నడూ లేనంతగా.. 479 డ్రోన్లతో ఉక్రెయిన్పై విరుచుకుపడింది. ఈ విషయాన్ని కీవ్ వాయుసేన ధ్రువీకరించింది. దీంతోపాటు 20 క్షిపణలను కూడా తమ దేశంపై ప్రయోగించినట్లు పేర్కొంది. మధ్య, పశ్చిమ ఉక్రెయిన్లో ప్రదేశాలను ఇవి లక్ష్యంగా చేసుకొన్నట్లు వెల్లడించింది. మాస్కో ప్రయోగించిన వాటిల్లో 277 డ్రోన్లు, 19 క్షిపణులను మార్గం మధ్యలోనే తమ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు కూల్చేసినట్లు ఉక్రెయిన్ పేర్కొంది. మొత్తంలో కేవలం 10 డ్రోన్లు లేదా క్షిపణులు మాత్రమే లక్ష్యాలను తాకినట్లు వెల్లడించింది. సాధారణంగా రష్యా డ్రోన్ దాడులు సాయంత్రం మొదలై.. తెల్లవారే వరకు కొనసాగుతాయి. చీకట్లో చాలా వరకు యూఏవీలను గుర్తించడం కష్టం కావడంతో.. ఈ వ్యూహాన్ని అనుసరిస్తోంది. ఇటీవల మాస్కో పౌర నివాసాలను లక్ష్యంగా చేసుకొంటున్నట్లు విమర్శలున్నాయి. ఇప్పటి వరకు రష్యా దాడుల్లో 12,000 మంది ఉక్రెయిన్ వాసులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐరాస గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు రష్యా మాత్రం తాము కేవలం సైనిక స్థావరాలనే లక్ష్యంగా చేసుకొన్నట్లు చెబుతోంది.

**రష్యా నేవీ సరికొత్త వ్యూహం..** రష్యా నౌకాదళం కోసం సరికొత్త వ్యూహాన్ని ఆ దేశాధ్యక్షుడు పుతిన్ ఆమోదించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ దళంగా తీర్చిదిద్దడమే దీని లక్ష్యమని క్రెమ్లిన్ ప్రతినిధి నికోలాయ్ పత్రుషేవ్ వెల్లడించారు. ఈ ప్లాన్ గురించి మరే వివరాలను ఆయన వెల్లడించలేదు. చైనా, అమెరికా తర్వాత మూడో అతిపెద్ద నేవీ రష్యా వద్దే ఉంది. కానీ, ఇటీవల ఉక్రెయిన్తో చేస్తున్న యుద్ధంలో దానికి తీవ్ర స్థాయిలో ఎదురు దెబ్బలు తగిలాయి. ప్రస్తుతం మాస్కో వద్ద 79 జలాంతర్గాములున్నాయి. వీటిల్లో 14 అణుశక్తితో పనిచేస్తాయి. ఇక 222 యుద్ధ నౌకలు కూడా ఆ దేశ అమ్ముల పొదిలో ఉన్నాయి.

# ప్రజలారా! సర్వేలో పాల్గొనండి

- 11 సంవత్సరాల తమ పాలనపై ప్రజాభిప్రాయం కోరిన ప్రధాని మోడీ
- భారతదేశాన్ని మార్చిన 11 కీలక విజయాల గురించి ప్రస్తావన
- వృద్ధి ప్రయాణంపై నమో యాప్‌లో సర్వేలో పాల్గొనాలని వినతి
- 'వికసిత్ భారత్‌కా అమృత్ కాల్' కార్యక్రమం ఆరంభం
- ఇటీవలే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవం
- సామాజిక ఉన్నతే లక్ష్యంగా 11 ఏళ్లుగా సుపరిపాలన
- ప్రధాని నరేంద్ర మోడీ ట్వీట్లు

న్యూఢిల్లీః ఎన్డీఏ 11 ఏళ్ల పాలనలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా అవతరించిందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. వాతావరణ మార్పులు, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో ప్రపంచ గళంగానూ మారిందని పేర్కొన్నారు. తన నేతృత్వంలోని మూడోవిడత ఎన్డీఏ ప్రభుత్వం ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు.
సుపరిపాలన, పరివర్తనపై పూర్తిస్థాయిలో దృష్టిసారించామని ప్రధాని మోదీ అన్నారు. సామాజిక న్యాయానికి సైతం అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు గుర్తుచేసిన ప్రధాని మోదీ, తమ మంత్రి మండలిలో 60 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాల వారే ఉన్నట్లు తెలిపారు. ఈ స్థాయిలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు మంత్రి పదవులు కేటాయించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. ఎన్డీఏ 11 ఏళ్ల ప్రస్థానంలో ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకూ ప్రజల కేంద్రంగానే పాలన సాగించినట్లు మోదీ వివరించారు. వికసిత్ భారత్ లక్ష్య సాధన దిశగా తాము ముందుకుసాగుతున్నట్లు వెల్లడించారు.
గత 11 సంవత్సరాలలో భారతదేశ వృద్ధి ప్రయాణంపై నమో యాప్లో సర్వేలో పాల్గొనాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రతి ఒక్కరినీ కోరారు. గత 11 సంవత్సరాలలో భారతదేశ వృద్ధి ప్రయాణం గురించి జన్ మాన్ సర్వేలో ఎవరైనా పాల్గొనగల పోర్టల్ లింక్ను కూడా మోదీ పంచుకున్నారు. మోదీ ప్రభుత్వానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'వికసిత్ భారత్కా అమృత్ కాల్' అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది.
"మీ అభిప్రాయాలు చాలా ముఖ్యమైనవి! నమో యాప్లో ఈ సర్వేలో పాల్గొనండి మరియు గత 11 సంవత్సరాలలో భారతదేశ వృద్ధి ప్రయాణాన్ని మీరు ఎలా చూస్తున్నారో మాకు తెలియజేయండి" అని ప్రధాన మంత్రి ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఈ పరివర్తనాత్మక ప్రయాణాన్ని నమో యాప్ ద్వారా




అన్వేషించాలని మోదీ పౌరులను ప్రోత్సహించారు, ఇది ప్రభుత్వ విజయాలను ఇంటరాక్టివ్ పద్ధతిలో ప్రదర్శిస్తుంది – ఆటలు, క్విజ్లు, సర్వేలు మరియు సమాచారం అందించే, నిమగ్నం చేసే మరియు ప్రేరేపించే ఇతర ఫార్మాట్లతో సహా.
నమో యాప్ మరియు అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉన్న వీడియోలు, ఇన్ఫోగ్రాఫిక్స్ మరియు కథనాలు వంటి వివిధ ఆకర్షణీయమైన ఫార్మాట్ల ద్వారా భారతదేశ వికాస్ యాత్రను అన్వేషించమని ప్రధానమంత్రి ప్రజలను ఆహ్వానించారు.
ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభ్యున్నతి వరకు, ప్రభుత్వం ప్రజలను కేంద్రీకరించి, సమ్మిళితంగా మరియు సమగ్ర పురోగతికి ప్రాధాన్యత ఇచ్చిందని మోడీ నొక్కిచెప్పారు.
భారతదేశం నేడు వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదు, వాతావరణ చర్య మరియు డిజిటల్ ఆవిష్కరణ వంటి ముఖ్యమైన అంశాలపై కీలకమైన ప్రపంచ స్వరం కూడా అని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది పాలనలో ఆపరేషన్ సింధూర్ , వక్ఫ్ సంస్కరణలు, ప్రపంచ దేశాల్లో భారత దేశ ఖ్యాతి పెరిగిందని పేర్కొన్నారు. ఇటీవలే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించిందని, త్వరలోనే మూడో స్థానానికి చేరుతామని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. మంచి పాలన, పరివర్తనే లక్ష్యంగా ముందుకువెళుతున్నామన్నారు.
"మంచి పాలన మరియు పరివర్తనపై స్పష్టమైన దృష్టి!
140 కోట్ల మంది భారతీయుల ఆశీర్వాదాలు మరియు సమిష్టి భాగస్వామ్యంతో, భారతదేశం విభిన్న రంగాలలో వేగవంతమైన పరివర్తనలను చూసింది. 'సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్' సూత్రం ద్వారా మార్గనిర్దేశం చేయబడిన మా ప్రభుత్వం వేగం, స్థాయి మరియు సున్నితత్వంతో కొత్త మార్పులను అందించింది. ఆర్థిక వృద్ధి నుండి సామాజిక అభ్యున్నతి వరకు, ప్రజల కేంద్రీకృత, సమ్మిళిత మరియు సమగ్ర పురోగతిపై దృష్టి కేంద్రీకరించబడింది. భారతదేశం నేడు వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదు, వాతావరణ చర్య మరియు డిజిటల్ ఆవిష్కరణ వంటి ముఖ్యమైన సమస్యలపై కీలకమైన ప్రపంచ స్వరం కూడా. మేము మా సమిష్టి విజయం పట్ల గర్విస్తున్నాము కానీ అదే సమయంలో, మేము ఆశ, విశ్వాసం మరియు విక్షిత్ భారత్ను నిర్మించాలనే కొత్త సంకల్పంతో ముందుకు చూస్తున్నాము! అన్నారు

**స్వర్ణ యుగం!**
మోదీ ప్రభుత్వ 11 ఏళ్ల పాల ప్రజాసేవ పట్ల సంకల్పం, కృషి, అంకిత భావాలకు ఒక 'స్వర్ణయుగం' అని కేంద్ర హోంమంత్రి అమిత్షా పేర్కొన్నారు. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ పాలనలో భారత్ అభివృద్ధి, స్వావలంబన వైపు వేగంగా పురోగమిస్తోందని ఆయన అన్నారు. దేశ ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడం ద్వారా భారతదేశాన్ని ప్రతి రంగంలోనూ నంబర్-1గా మార్చే ప్రయాణం కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు. "నాయకత్వం స్పష్టంగా ఉన్నప్పుడు, సంకల్పం దృఢంగా ఉన్నప్పుడు, ప్రజాసేవ చేయాలనే ఉద్దేశం ఉన్నప్పుడు- సేవ, భద్రత, సుపరిపాలనలో కొత్త రికార్డులు సృష్టించబడతాని మోదీ ప్రభుత్వం నిరూపించింది" అని అమిత్షా పేర్కొన్నారు.
'2014లో ప్రధానిగా మోదీ దేశ పగ్గాలు చేపట్టినప్పుడు భారత్ విధానపరంగా అచేతనంగా ఉంది. గత ప్రభుత్వాలకు విధానాలు లేవు, నాయకత్వం లేదు. మోసాలు తారస్థాయికి చెరుకున్నాయి. ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింది. పాలనా వ్యవస్థ దిశానిర్దేశం లేకుండా ఉండేది. కానీ గత 11 ఏళ్లలో 'కనీస ప్రభుత్వం, గరిష్ఠ పాలన' ద్వారా దేశ అభివృద్ధి వేగం, స్థాయి రెండూ మారాయి' అని అమిత్ షా అన్నారు.
'మోదీ రైతులు, మహిళలు, వెనుకబడినవారు, దళితులు, అణగారిన వర్గాలను పాలనలో భాగం చేశారు. బుజ్జగింపులకు బదులుగా సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ అనే పని సంస్కృతిని సృష్టించారు' అని అమిత్ షా పేర్కొన్నారు.
'మోదీ జాతీయ భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నారు. దేశంలో నక్సలిజం చివరి దశలో ఉంది. జమ్మూకశ్మీర్, ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంది. భారత్ ఇప్పుడు ఉగ్రవాదుల స్థావరాల్లోకి చొరబడి వారిని అంతమొందిస్తోంది. ఇది మోదీ ప్రభుత్వ హయాంలో మారుతున్న భారత చిత్రాన్ని చూపిస్తోంది' అని అమిత్ షా అన్నారు.

**పేదల సంక్షేమం కోసం!**
సుపరిపాలన, పేదల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించపడుతుందని బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, వక్ఫ్ సవరణ బిల్లు, మహిళా బిల్లు, పెద్ద నోట్ల రద్దు ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలని తెలిపారు. కేంద్రంలో ఎన్డీఏ




ప్రభుత్వం ఏర్పడి 11 ఏళ్లైనా సందర్భంగా నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులు గురించి నడ్డా వివరించారు.
సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ అనే మంత్రంతో గత 11 ఏళ్లుగా ముందుకు సాగుతున్నామని నడ్డా తెలిపారు. 2014లో తాము అధికారంలో చేపట్టినప్పుడు భారత్ ప్రపంచంలో పదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండగా, ప్రధాని మోదీ దార్శనికతతో ప్రస్తుతం నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని అన్నారు. ఇక నుంచి ఉగ్ర దాడులను యుద్ధంగానే భావిస్తామని చెప్పారు. ఈ విషయాన్ని ప్రధాని ఇప్పటికే పలుమార్లు చెప్పారని నడ్డా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతారాహితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించిన ఆయన, దేవుడు ఆయనకు కాస్త బుద్ధిని ప్రసాదించాలని కోరారు. ఆపరేషన్ సిందూర్, విదేశాంగ మంత్రి జైశంకర్పై రాహుల్ ఆరోపణల నేపథ్యంలో నడ్డా ఈ మేరకు స్పందించారు.




## డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్



న్యూఢిల్లీ : పహల్గామ్ దాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత, లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. ఆపరేషన్ సింధూర్ లో భాగమైన రాజీవ్ ఘాయ్కు మరో బాధ్యత లభించింది. భారత ప్రభుత్వం ఆయనను డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్గా నియవిుంచింది. దీనితో పాటు, ఆయన భారత డిజిఎంఓ గా కూడా పనిచేస్తారు. ఈ విషయాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటనతో ధృవీకరించింది. భారత సైన్యం, నిఘా సంస్థతో సహా ఇతర ముఖ్యమైన విభాగాల మధ్య సమన్వయం కోసం డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ (స్ట్రాటజీ) పదవిని సృష్టించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భారత సైన్యంలోని ముఖ్యమైన పోస్టులలో ఒకటి. జూన్ 4న జరిగిన డిఫెన్స్ ఇన్వెస్టిచర్ సెర్మనీ 2025 సందర్భంగా లెఫ్టినెంట్ రాజీవ్ ఘాయ్కు ఉత్తమ యుద్ధ సేవా పతకం లభించింది. ఆపరేషన్ సింధూర్ సందర్భంగా భారత సైన్యం విలేకరుల సమావేశానికి లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘయ్ నాయకత్వం వహించారు. పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ కాల్పుల విరమణ కోసం లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘైకి ఫోన్ చేసి, ఆ తర్వాత మే 12న జరిగిన విలేకరుల సమావేశంలో భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణను ప్రకటించారు.

**లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ ఎవరు?**
లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ కుమావున్ రెజిమెంట్లో సీనియర్ అధికారి. భారత సైన్యంలో కీలక ఆపరేషన్లకు నాయకత్వం వహించారు. డీజీఎంఓ కావడానికి ముందు, ఆయన చినార్ కార్ప్స్కు ఉన్నారు. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అనేక మిషన్లలో రాజీవ్ ఘాయ్ ముఖ్యమైన పాత్ర పోషించారు.

## 11 ఏళ్లలో దేశ రాజకీయ ముఖ చిత్రాన్ని మార్చిన మోడీ

**బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా**



న్యూఢిల్లీః ప్రధాని మోడీ 11 ఏళ్లలో దేశ ముఖ చిత్రాన్ని మార్చేశారని కేంద్రమంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. జూన్ 9 నాటికి మోడీ ప్రభుత్వం వచ్చి 11 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా పార్టీ ప్రధాన కార్యాలయంలో జేపీ నడ్డా మీడియాతో మాట్లాడారు. దేశంలో మోడీ రాజకీయ సంస్కృతిని మార్చారని.. ప్రభుత్వాన్ని జవాబుదారీగా మార్చారని పేర్కొన్నారు. ఈ 11 ఏళ్లలో మోడీ ప్రభుత్వం ఊహించలేని విజయాలను సాధించిందని కొనియాడారు. ప్రాముఖ్యంగా భారత రాజకీయ సంస్కృతిలో కొత్త శకానికి నాంది పలికారని ప్రశంసించారు. ఈ 11 ఏళ్ల పరిపాలనను సువర్ణాక్షరాలతో లిఖించొచ్చని చెప్పారు. సాటిలేని అభివృద్ధిని సాధించినట్లు అభిప్రాయపడ్డారు. దేశం అభివృద్ధి చెందడమే కాకుండా.. దేశ భవిష్యత్కు కూడా మంచి ప్రణాళిక వేశారని వెల్లడించారు. జమ్మూకాశ్మీర్ నుంచి 370 ఆర్టికల్ తొలగించడం సాధ్యం కాదన్నారని.. కానీ మోడీ ప్రభుత్వం దాన్ని తొలగించిందని చెప్పారు. ఫలితంగా లోక్సభ ఎన్నికల్లో 58.46 శాతం ఓట్లు పోలయ్యాయన్నారు. ఇక జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో 63 శాతం ఓట్లు పోలయ్యాయని గుర్తుచేశారు. మోడీ తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాల వల్లే ఈ మార్పు వచ్చిందని చెప్పుకొచ్చారు. గత దశాబ్ద కాలంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలతో సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను జాగ్రత్తగా చూసుకున్నట్లు తెలిపారు. ఇక మహిళల ఆధారంగా అభివృద్ధి పథకాలను ముందుకు తీసుకెళ్లినట్లు వెల్లడించారు. మహిళా పైలట్ల నుంచి సైన్యంలో ఉన్నతమైన స్థానాలకు ఎదగడం వరకు ప్రోత్సహించినట్లు తెలిపారు. దేశంలో 25 కోట్ల మంది దారిద్ర్యరేఖ నుంచి బయటపడ్డారని ఈ విధంగా తీవ్ర పేదరికం 80 శాతం తగ్గిందని నడ్డా చెప్పుకొచ్చారు.

# పూరీ రథయాత్రకు వచ్చే భక్తులకు మాస్కులు తప్పనిసరి

**కీలక సూచనలు చేసిన ఒడిశా ప్రభుత్వం**



'భువనేశ్వర్ : భారతదేశంలోనే అతిపెద్ద పూరీ జగన్నాథుడి రథయాత్ర మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ ఉత్సవాలను చూడటానికి లక్షలాది మంది ప్రజలు దేశవిదేశాల నుంచి తరలి వస్తారు. మరోవైపు దేశవ్యాప్తంగా కొవిడ్ కేసులు సంఖ్య పెరిగిపోతుంది. ఈ క్రమంలోనే పూరీ రథయాత్రకు వచ్చేవారు తప్పనిసరిగా మాస్క్ ధరించాలని ఒడిశా ప్రభుత్వం సూచించింది. అలాగే కొవిడ్ లక్షణాలు ఉన్నవారు రథయాత్రలో పాల్గొనవద్దని పేర్కొంది. పూరీ రథయాత్రకు సంబంధించి సోమవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ ఈ మేరకు సూచనలు చేశారు. కరోనాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు జారీ చేయకపోయినా, కేసులు పెరుగుతున్న నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు హరిచందన్ తెలిపారు. జలుబుతో బాధపడుతున్నవారు రథయాత్రలో పాల్గొనవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో కొవిడ్ కేసుల సంఖ్య పెరగకుండా ఉండేలా పలు జాగ్రత్తలు తీసుకోవాలని వివిధ ప్రకటనల ద్వారా తెలిజేస్తున్నామని తెలిపారు. రథయాత్రకు వచ్చే భక్తులు మాస్కు ధరించడం, చేతులు తరచుగా శుభ్రపరచడం వంటి సాధారణ కొవిడ్ నిబంధనలు పాటించాలని చెప్పారు. అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు రథయాత్రలో పాల్గొనవద్దని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 49 కొవిడ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య కార్యదర్శి అశ్వతీ తెలిపారు. కొవిడ్ లక్షణాలు ఉన్నవారు రద్దీగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండాలని సూచించారు.
పూరీ రథయాత్రకు సంబంధించి ఏర్పాటు చేసిన సమావేశం హరిచందన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మరిన్ని విషయాలపై కూడా చర్చించారు. రథ నిర్మాణం, కలప సరఫరా, రథం లాగడం, ఆరోగ్య సేవలు, తాగునీటి సరఫరా, విద్యుత్, మురుగునీరు, రోడ్డు రవాణా, రైల్వే రవాణా, రోడ్ క్రాసింగ్ మరమ్మతు, టెలిఫోన్ వ్యవస్థ, శాంతిభద్రతల నిర్వహణ, నిత్యావసర వస్తువుల సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి అంశాలపై సమావేశంలో చర్చలు జరిగాయి. అదేవిధంగా, కరోనా పెరుగుతోన్న నేపథ్యంలో రథయాత్రను ఎలా నిర్వహించాలనే దానిపై చర్చ జరిగింది.

## ఉగ్రవాదాన్ని ఆపే వరకు సింధూ జలాలపై చర్చలు ఉండవ్

**భారత్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలంటూ పాక్ అభ్యర్థనకు నో**



న్యూఢిల్లీ : సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కారణంగా నీటి కటకట ఏర్పడుతుండటంతో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వస్తోంది. ఖరీఫ్ సీజన్లో నీటి కష్టాలు తీవ్రమయ్యే అవకాశం ఉండటం వల్ల సింధూ జలాలపై నిర్ణయాన్ని పునః సమీక్షించుకోవాలని మరోసారి భారత్ను కోరింది. పాక్ అభ్యర్థనను భారత్ తోసిపుచ్చింది. ఉగ్రవాదం సమస్య పరిష్కారం అయ్యే వరకూ సింధూ జలాల ఒప్పందంపై నిలిపివేత కొనసాగుతుందని, పాక్తో చర్చలు ఉండబోవని స్పష్టం చేసింది. ఇటీవల సింధూ జలాలపై చర్చించాలని భారత్కు పాకిస్థాన్ వరుస లేఖలు రాస్తోంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్ జల వనరుల కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తాజా భారత్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలంటూ మరోసారి కోరారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ లేవనెత్తిన అభ్యంతరాలపై చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్టు భారత జలవనరుల కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీకి రాసిన లేఖలో పదే పదే ప్రస్తావించారని పేర్కొన్నాయి. పాక్ లేఖలకు భారత్ ఎలాంటి అభిప్రాయాన్ని పంపలేదని తెలుస్తోంది. ఉగ్రవాదంపై పాకిస్థాన్ స్పష్టమైన వైఖరి తెలియజేసే వరకూ సింధూ జలాల ఒప్పందంపై నిలిపివేత కొనసాగుతుందని భారత్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఉగ్రవాదం సమస్య పరిష్కారం అయ్యే వరకు సింధూ జలాలపై పాకిస్థాన్తో చర్చలు ఉండబోవని తేల్చి చెప్పింది. సింధూ నది, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంలో భారత్, పాకిస్థాన్ మధ్య 1960లో సింధూ జలాల ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం సింధూ ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్కు హక్కులు లభించాయి. సింధూ నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్లపై పాకిస్థాన్కు హక్కులు దక్కాయి. పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్కు బుద్ధి చెప్పేందుకు సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. దీంతో పాకిస్థాన్లో నీటి కష్టాలు మొదలయ్యాయి. పలు డ్యామ్లో నీటి మట్టం దారుణంగా పడిపోయింది. దాదాపు డెడ్లెవల్కు చేరిందని పాక్ అధికారిక గణాంకాల ద్వారా వెల్లడైంది. వేసవిలో పంటలు ఎండి కష్టాల్లో పడిన పాక్ రైతులకు నీరు లేకపోవడంతో ఖరీఫ్ సీజన్లో మరిన్ని ఇక్కట్లు తప్పవని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సింధు నదీ జలాల ఒప్పందాన్ని పునరుద్ధరించాలని భారత్ను వేడుకుంటూ పాకిస్తాన్ ఇప్పటికే పలుమార్లు సార్లు లేఖలు రాసింది.

# కేరళకు ప్రపంచంలోనే అతిపెద్ద కంటైనర్ షిప్

**ఫుట్బాల్ మైదానం కంటే 4రెట్లు పెద్దది**



తిరువనంతపురం : ప్రపంచంలోనే అతిపెద్ద కంటైనర్ నౌక- ఎం ఎస్ సి ఐరీనా అదానీ గ్రూప్ నిర్వహిస్తున్న కేరళలోని

తిరువనంతపురం విళింజం అంతర్జాతీయ ఓడరేవుకు చేరుకుంది. దీంతో భారత సముద్ర వాణిజ్య రంగంలో మరో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఈ మేరకు అధికారులు వెల్లడించారు.
**ఫుట్బాల్ మైదానం కంటే నాలుగు రెట్లు!**
ప్రపంచంలోనే అత్యధిక టీఈయూ (ఇరవై అడుగుల సమానమైన యూనిట్) సామర్థ్యం కలిగిన ఎంఎస్సీ ఇరినా, ఏకంగా 24,346 టీఈయూల కంటైనర్లను మోసుకెళ్లగలదు. అది ప్రపంచ షిప్పింగ్ రంగంలోనే ఎంఎస్సీ ఇరినాను శక్తిమంతమైనదిగా నిలబెడుతోంది. నౌక పొడవు 399.9 మీటర్లు కాగా, వెడల్పు 61.3 మీటర్లు. ఒక సాధారణ ఫిఫా ఫుట్బాల్ మైదానం కంటే దాదాపు నాలుగు రెట్లు పెద్దదనే చెప్పాలి. ఆసియా, యూరప్ మధ్య పెద్ద మొత్తంలో కంటైనర్ల రవాణాను సులభతరం చేయడానికి ప్రత్యేకంగా రూపొందించిన ఎంఎస్సీ ఇరినా, వాణిజ్య మార్గాలను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఎంఎస్సీ ఇరినా నౌకను మార్చి 2023లో ప్రారంభించగా, అదే ఏడాది ఏప్రిల్లో తన తొలి ప్రయాణాన్ని మొదలుపెట్టింది. లైబీరియన్ జెండాతో ప్రయాణించే నౌక, కంటైనర్లను 26 అంచెల వరకు పేర్చగలిగేలా రూపొందింది. ముఖ్యంగా ఎంఎస్సీ ఇరినా, ఓఓసీఎల్ స్పెయిన్ కంటే 150 టీఈయూల అధిక సామర్థ్యం కలిగి ఉండటం విశేషం.
పర్యావరణ పరిరక్షణ ప్రమాణాలకు అనుగుణంగా, ఎంఎస్సీ ఇరినాలో ఇంధన ఆదా ఫీచర్లు అమర్చారు. అవి కార్బన్ ఉద్గారాలను 4 శాతం వరకు తగ్గించడంలో సహాయపడతాయి. తద్వారా కార్యాచరణ సామర్థ్యాన్ని కొనసాగిస్తూనే, కార్బన్ ఫుట్ప్రింట్ను గణనీయంగా తగ్గిస్తుంది. భవిష్యత్ పరిశ్రమ అభివృద్ధికి ఇది ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది ఎంఎస్సీ ఇరినా. అత్యంత భారీ కంటైనర్ నౌకలను నిర్వహించడంలో విళింజం పోర్టుకున్న అపార సామర్థ్యాన్ని స్పష్టం చేస్తోంది.
మే 2వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన విళింజం ఓడరేవుకు, ఎంఎస్సీ ఇరినా వంటి భారీ నౌక రాక ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. అదానీ పోర్ట్స్ అండ్ ఎస్ఈజెడ్ లిమిటెడ్ నిర్వహిస్తున్న ఆ పోర్టుకు ఇటీవల ఎంఎస్సీ తుర్కియే, ఎంఎస్సీ మిచెల్ కాపెల్లిని వంటి ఇతర ఐకాన్-క్లాస్ నౌకలు కూడా వచ్చాయి. దీంతో సముద్ర వాణిజ్యంలో విళింజం పోర్టు ఒక కీలక కేంద్రంగా తన ఖ్యాతిని మరింత పటిష్టం చేసుకుంటోంది.

## వర్తమానాన్ని వదిలేసి.. 2047 గురించి కలలా

**ఎన్డిఏ సర్కార్ 11 ఏళ్ల పాలనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు**

దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లుగా ఎలాంటి జవాబుదారీతనం లేకుండా కేవలం ప్రచారం మాత్రమే కొనసాగిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. వర్తమానం గురించి మాట్లాడటం మానేసి.. 2047 గురించి కలలు కంటోందని ధ్వజమెత్తారు. మహారాష్ట్రలోని ఠానే జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంపై రాహుల్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. మోదీ సర్కార్ 11 ఏళ్లు పూర్తి చేసుకున్న సమయంలో.. ముంబయి నుంచి వస్తున్న విషాద వార్త దేశంలోని వాస్తవికతను ప్రతిబింబిస్తోందన్నారు. రైలు నుంచి కింద పడి పలువురు ప్రాణాలు కోల్పోయారు. భారతీయ రైల్వేలను కోట్లాది మంది ప్రజల జీవితాలకు వెన్నెముకగా అభివర్ణించిన రాహుల్ గాంధీ.. కానీ, ఆ సంస్థ ఈ రోజు అభద్రత, రద్దీ, గందరగోళానికి చిహ్నంగా మారిందని ఆరోపించారు. నరేంద్ర మోదీ పాలనలో జవాబుదారీతనం లేదు.. మార్పు లేదు.. కేవలం ప్రచారమే ఉందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 2025 గురించి మాట్లాడటం మానేసి 2047 కోసం కలలు కంటోందన్నారు.

## భారతీయులపై నిషేధం అబద్ధం

**వీసా నిషేధంపై సౌదీ ప్రభుత్వం క్లారిటీ**




అబుదాబీః సమయంలో భారతీయులకు వీసాలను నిషేధించారనే వార్తలను సౌదీ అరేబియా పూర్తిగా ఖండించింది. దీనికి సంబంధించి తాము ఎటువంటి నోటిఫికేషన్ జారీ చేయలేదని సౌదీ ప్రభుత్వం చెబుతోంది. హజ్ యాత్రను దృష్టిలో ఉంచుకుని సౌదీ అరేబియా భారతదేశంతో సహా 14 దేశాల వర్క్ వీసాలను తాత్కాలికంగా నిలిపివేసిందని అనేక మీడియా నివేదికలు పేర్కొన్నాయి. అయితే, సౌదీ ప్రభుత్వం ఈ నివేదికలను పుకార్లు అని పేర్కొంది.
సౌదీ ప్రభుత్వం భారతీయ వీసాలపై ఎటువంటి ఆంక్షలు విధించలేదని వార్తా సంస్థ వర్గాలను ఉటంకిస్తూ తెలిపింది. . సౌదీ అరేబియా భారతీయులకు వీసాలను రద్దు చేసిందనే వార్తలు అబద్ధం. సౌదీ ప్రభుత్వం ఈ విషయంలో ఎటువంటి అధికారిక ప్రకటన జారీ చేయలేదు. హజ్ యాత్ర సమయంలో రద్దీని నివారించడానికి స్వల్పకాలిక వీసాలపై కొన్ని ఆంక్షలు విధించినప్పటికీ, హజ్ యాత్ర ముగిసిన తర్వాత కూడా వీటిని తొలగిస్తారని తెలిపింది. హజ్ తీర్థయాత్రలో భాగంగా జూన్ 30 వరకు సౌదీ అరేబియా 14 దేశాల వర్క్ వీసాలను రద్దు చేసిందని అనేక మీడియా నివేదికలు పేర్కొన్నాయి. 14 దేశాల జాబితాలో భారతదేశం, బంగ్లాదేశ్, పాకిస్తాన్, అల్జీరియా, ఈజిప్ట్, ఇండోనేషియా, ఇరాక్, యెమెన్, మొరాకో, నైజీరియా, ఇథియోపియా, సూడాన్, ట్యునీషియా పేర్లు ఉన్నాయి.



### స్పేస్ ఎక్స్ డ్రాగన్ వ్యోమనౌక ప్రయోగం వాయిదా


న్యూఢిల్లీః స్పేస్ ఎక్స్ డ్రాగన్ వ్యోమ నౌక ప్రయోగం వాయిదా పడింది. మంగళవారం సాయంత్రం 5.52గంటలకు జరగాల్సిన ప్రయోగం రేపటి కి వాయిదా వేశారు. ఈ మేరకు ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడించారు. బుధవారం సాయంత్రం 5.30గంటలకు కెనడీ స్పేస్ సెంటర్ నుంచి వ్యోమనౌక నింగిలోకి వెళ్లనుందని తెలిపారు.

# రగులుతున్న లాస్ ఏంజెలెస్

- రణరంగంలా వీధులు
- నగరంలో మాస్కులు ధరిస్తే అరెస్టు చేయాలని ట్రంప్ ఆదేశం



లాస్ ఏంజిల్స్ : అమెరికాలోని అందాల నగరం లాస్ ఏంజెలెస్ వలసదారుల ఆందోళనలు.. దాడులతో రణరంగంలా మారింది. సిటీలోని వాణిజ్య ప్రాంతమైన డౌన్టౌన్లో ఎవరూ గుమికూడ వద్దని పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ భద్రతా దళాలు ఆందోళనకారులను చెదరగొట్టే క్రమంలో ఓ రిపోర్టర్కు రబ్బరు తూటా తగిలింది. ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్ (ఐసీఈ) విభాగానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న 2,000 మంది ఆందోళనకారులు డౌన్టౌన్లోని ప్రధాన హైవేను తమ అధీనంలోకి తీసుకొన్నారు. ఇక్కడ సెల్ఫ్డ్రైవింగ్ కార్లకు వారు నిప్పు పెట్టారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో101 ఫ్రీవేను ఆందోళనకారులు అడ్డుకొన్నారు. దీంతో అధికారులు ఆ మార్గాన్ని మూ సేశారు .ఆందోళనకారులు పోలీసులపై రకరకాల వస్తువులు విసిరి దాడికి యత్నించారు. చాలా పోలీసు వాహనాలు తగలపెట్టారు. పసిఫిక్ సముద్రం పక్క నుంచి ఈ మార్గం దాదాపు 1500 మైళ్లు ప్రయాణిస్తుంది. ట్రంప్ చర్యలకు మస్క్ మద్దతు..! గత కొన్నాళ్లుగా ట్రంప్నకు బద్ధవిరోధిలా ప్రవర్తిస్తున్న మస్క్.. తాజాగా లాస్ ఏంజెలెస్ నేషనల్ గార్డ్లను రంగంలోకి దింపాలనే ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించడం విశేషం. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టాడు. కాలిఫోర్నియా గవర్నర్, లాస్ ఏంజెలెస్ మేయర్లు ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ట్రంప్ చేసిన పోస్టు స్క్రీన్ షాట్ను షేర్ చేశాడు. దీంతోపాటు జేడీ వాన్స్ పోస్టులను కూడా రీపోస్టు చేశాడు. మాస్కుల్లో ఉంటే అరెస్టు చేయండి.. లాస్ ఏంజెలెస్లో మాస్కుల్లో ఉన్న ఆందోళనకారులను అరెస్టు చేయాలని ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం రిగిన ఆందోళనల్లో మాస్క వినియోగాన్ని ఆయన నిషేధించారు. **రాజకీయ దుమారం..** అమెరికా అధ్యక్షుడు ట్రంప్, లాస్ ఏంజెలెస్ స్థానిక నాయకత్వం మధ్య ఘర్షణ కూడా పెరుగుతోంది. తాజాగా ఆ నగర మేయర్ కరెన్ బాస్ మాటాడుతూ శాంతియుతంగా ఆందోళనలు జరగాలన్నారు. ఇక ట్రంప్ వ్యవహార శైలిని తప్పపట్టారు. "లాస్ ఏజెంలెస్లోని పరిస్థితిని రెచ్చగొట్టింది పాలకవర్గమే. పని ప్రాంగణాలు వంటి వాటిపై దాడులు నిర్వహించి తల్లిదండ్రులు, పిల్లలను వేధిస్తే.. సాయుధ బలగాలతో వీధుల్లో కవాతు చేయించి.. మీరు ప్రజల్లో భయం, ఆందోళన సృష్టిస్తున్నారు" పేర్కొన్నారు. ఈనగరంలో ఆందోళనలను అణిచివేయాలని 2,000 మంది నేషనల్ గార్డ్స్ను ట్రంప్ కార్యవర్గం సిద్ధం చేసింది.




# గగన తలంలో భారత్ నవోదయం


## ఆక్సియమ్ మిషన్ 4 భారత దేశ ప్రయోగం

## దూసుకుపోతున్న అంతరిక్ష వ్యాపారంలో నేడు చారిత్రక ఘట్టం

**మానవ అంతరిక్ష ప్రయాణంలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైందని మీకు చెప్పడానికి నేను చాలా సంతోషిస్తున్నాను. ఈ అద్భుతమైన ప్రయాణంలో మన భారతదేశం తన సత్తాను చాటుతోంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వైపు సాగే నాలుగో ప్రైవేటు వ్యోమగామి యాత్ర అయిన ఆక్సియమ్ మిషన్ 4 (ఎఎక్స్-4) కేవలం ఒక అంతరిక్ష యాత్ర కాదు. ఇది ప్రపంచ దేశాల సహకారాన్ని, అంతరిక్ష వ్యాపారంలో దూసుకుపోతున్న అభివృద్ధిని ప్రతిబింబించే చారిత్రక ఘట్టం. ఆక్సియమ్ స్పేస్, స్పేస్ఎక్స్, నాసా వంటి గొప్ప సంస్థల భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ యాత్ర అంతరిక్షాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా ఈ ఉత్సాహభరితమైన రంగంలో భారతదేశం సాధిస్తున్న అద్భుత ప్రగతిని, భవిష్యత్ ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెబుతోంది. మరిన్న వివరాలలోకి వెళితే**

ఓ శుభ ముహూర్తం కోసం మన క్యాలెండర్లలో గుర్తుపెట్టుకుందాం. ఎఎక్స్-4 2025 జూన్ 10, మంగళవారం, భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:52 గంటలకు (అమెరికా తూర్పు సమయం ఉదయం 8:22) అమెరికాలోని ఫ్లోరిడాలో ఉన్న నాసా కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి ప్రయోగించబడుతుంది. ఈ ప్రయోగం లాంచ్ కాంప్లెక్స్ 39ఏ (ఎల్సి-39ఏ) నుండి జరుగుతుంది. ఇది చరిత్రలో ఎన్నో అపోలో మిషన్లకు, స్పేస్ షటిల్లకు నెలవు. ఈసారి స్పేస్ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్, స్పేస్ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక (క్రూ డ్రాగన్ సి213)ను నింగిలోకి మోసుకెళ్తుంది. ఈ అంతరిక్ష నౌక సుమారు 28 గంటల పాటు కక్ష్యలో ప్రయాణించి 2025 జూన్ 11న ఐఎస్ఎస్‌కు సునాయాసంగా చేరుకుంటుం దని ఆశిస్తున్నాం. అక్కడ సిబ్బంది మానవాళి కక్ష్య ప్రయోగశాలలో సుమారు 14 రోజుల పాటు గడుపుతారు. ఈ సుదీర్ఘ అంతరిక్ష బస యాదృచ్ఛికం కాదు. సూక్ష్మ గురుత్వాకర్షణ వాతావరణంలో పరిశోధనా అవకాశాలను పెంచుకోవడానికి, శాస్త్రీయ లక్ష్యాలను సాధించడానికి ఉన్న అచంచలమైన నిబద్ధతకు ఇది నిదర్శనం. ఇది మనందరికీ గర్వకారణం కాదా?

**1. ఆక్సియం-4 మిషన్‌ యొక్క అవలోకనం :** ఆక్సియం -4 మిషన్ , లేదా ఆక్స్-4 , మునుపటి ఆక్సియం మిషన్లు (ఆక్స్-1, ఆక్స్-2, మరియు ఆక్స్-3) విజయవంతం అయిన తర్వాత, ఆక్సియం స్పేస్ ప్రారంభించిన నాల్గవ సిబ్బందితో కూడిన మిషన్ . ఈ మిషన్ 2023లో జరిగింది మరియు స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్ అంతరిక్ష నౌకలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కి ప్రైవేట్ వ్యోమగాముల బృందాన్ని పంపడం ఇందులో ఉంది .వాణిజ్య అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించడం మరియు ప్రైవేట్ వ్యక్తులు, పరిశోధకులు మరియు వ్యోమగాములకు అంతరిక్షంలోకి ప్రయాణించే అవకాశాన్ని అందించడం ద్వారా అంతరిక్ష పరిశోధనను ప్రజాస్వామ్యీకరించడం అనే ఆక్సియమ్ స్పేస్ యొక్క విస్తృత దృక్పథంలో ఏక్స్ -4 ఒక భాగం. ఈ అవకాశాలను అందించడానికి ఆక్సియమ్ స్పేస్ నాసా , స్పేస్ ఎకస్ మరియు ఇతర అంతరిక్ష సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంది, ఇది మానవ అంతరిక్ష పరిశోధనలో వాణిజ్య ఆటగాళ్ళు ప్రధాన పాత్ర పోషించే పెరుగుతున్న



ధోరణిని సూచిస్తుంది.

**2. మిషన్ లక్ష్యాలు:** ఐఎస్ ఎస్ లో ఉండే అవకాశాన్ని కల్పించడం. వారి బస సమయంలో, వ్యోమగాములు శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించడం, కొనసాగుతున్నైఎస్ ఎస్ పరిశోధనలకు తోడ్పడటం మరియు అంతరిక్ష పరిశోధనను ప్రోత్సహించడానికి వరుస కార్యకలాపాలలో పాల్గొనడం.

**యాక్స్-4 కొన్ని ముఖ్యమైన లక్ష్యాలు:**


శాస్త్రీయ పరిశోధన : వ్యోమగాములు ఆరోగ్యం, పదార్థ శాస్త్రం మరియు అంతరిక్ష సాంకేతికత వంటి రంగాలలో వివిధ ప్రయోగాలు చేశారు. ఈ ప్రయోగాలు అంతరిక్ష వాతావరణాలపై మానవ అవగాహనను పెంపొందించడానికి మరియు చంద్రుడు, అంగారక గ్రహం మరియు అంతకు మించి భవిష్యత్తులో దీర్ఘకాలిక మిషన్లకు దోహదపడటానికి ఉద్దేశించబడ్డాయి.

**అంతరిక్ష పర్యాటకం :** అంతరిక్ష పర్యాటక రంగంలో పెరుగుతున్న పరిశ్రమలో ఈ మిషన్ మరో అడుగు ముందుకు వేసింది, ఇక్కడ ప్రైవేట్ వ్యక్తులు అంతరిక్షంలోకి ప్రయాణించడానికి డబ్బు చెల్లిస్తారు. వాణిజ్య అంతరిక్ష పరిశ్రమలో అంతరిక్ష పర్యాటకాన్ని ఆచరణీయ రంగంగా మరింత పటిష్టం చేయడానికి ఏక్స్ -4 సహాయపడింది.

**ఔట్రీచ్ మరియు విద్య :** యాక్స్-4 సిబ్బంది విద్యా మరియు ప్రజా ఔట్రీచ్ కార్యక్రమాలలో పాల్గొన్నారు. వారు తదుపరి తరం శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు మరియు అంతరిక్ష అన్వేషకులను ప్రేరేపించే లక్ష్యంతో విద్యార్థులు మరియు అంతరిక్ష ఔత్సాహికులతో ప్రత్యక్ష సంభాషణలలో పాల్గొన్నారు.

**3. మిషన్ వివరాలు :** ప్రయోగ వాహనం : ఆక్సియం-4 మిషన్ క్రూ డ్రాగన్ అంతరిక్ష నౌకను ప్రయోగించడానికి స్పేస్ఎక్స్ యొనాసా కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్లో, అలాగే ప్రైవేట్ కంపెనీలు ఉపగ్రహ ప్రయోగాలు మరియు సిబ్బందితో కూడిన మిషన్ల కోసం ఉపయోగిస్తాయి.

**సిబ్బంది సభ్యులు :** ఏక్స్ -4 సిబ్బందిలో నలుగురు ప్రైవేట్ వ్యోమగాములు ఉన్నారు. ఈ వ్యోమగాములు ప్రొఫెషనల్ వ్యోమగాములు కాదు, కానీ అంతరిక్ష ప్రయాణానికి సిద్ధం కావడానికి విస్తృతమైన శిక్షణ పొందిన పౌరులు. సిబ్బందిలో వ్యాపారం, పరిశోధన మరియు ఇంజనీరింగ్తో సహా వివిధ నేపథ్యాల నుండి వచ్చిన వ్యక్తులు ఉన్నారు.



**మిషన్ వ్యవధి :** సిబ్బంది దాదాపు 10 రోజులు అంతరిక్షంలో గడిపారు, అందులో ఎక్కువ భాగం %×ూా%లోనే గడిపారు. ఈ మిషన్ సిబ్బంది శాస్త్రీయ ప్రయోగాలు చేస్తూ మరియు స్టేషన్లో పరిశోధన కార్యకలాపాలకు మద్దతు ఇస్తూ అంతరిక్షంలోని సూక్ష్మ గురుత్వాకర్షణ వాతావరణాన్ని అనుభవించడానికి వీలు కల్పించింది.

ల్యాండింగ్ : ఐఎస్ ఎస్ లో తమ మిషన్ పూర్తి చేసిన తర్వాత, సిబ్బంది క్రూ డ్రాగన్ అంతరిక్ష నౌకలో భూమికి తిరిగి వచ్చారు, అది సురక్షితంగా భూమి వాతావరణంలోకి తిరిగి ప్రవేశించి సముద్రంలో పడిపోయింది.

**4. సాంకేతిక ప్రాముఖ్యత**

**క్రూ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ :** స్పేస్ఎక్స్ అభివృద్ధి చేసిన క్రూ డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్, వ్యోమగాములను భూమి దిగువ కక్ష్యకు మరియు తిరిగి రవాణా చేయడానికి సురక్షితమైన, ఖర్చుతో కూడుకున్న మరియు పునర్వినియోగ పద్ధతిని అందించడం ద్వారా మానవ అంతరిక్ష ప్రయాణంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఈ స్పేస్‌క్రాఫ్ట్ లైఫ్-సపోర్ట్ సిస్టమ్లు, కమ్యూనికేషన్ సాధనాలు మరియు టచ్-స్క్రీన్ ఇంటర్ఫేస్తో అమర్చబడి ఉంది, తద్వారా సిబ్బంది అంతరిక్ష నౌకను సులభంగా ఆపరేట్ చేయవచ్చు.



**ప్రైవేట్ స్పేస్ ట్రావెల్ :** అంతరిక్ష ప్రయాణంలో ప్రైవేట్ రంగం ప్రమేయం పెరుగుతున్న ధోరణిలో ఏక్స్ -4 ఒక భాగం. సాంప్రదాయకంగా, అంతరిక్ష కార్యకలాపాలను నాసా మరియు రోస్కోస్మోస్ వంటి ప్రభుత్వ సంస్థలు నిర్వహించేవి, కానీ ఇప్పుడు స్పేస్ ఎక్స్ , బ్లూ ఆరిజిన్ మరియు %ూాఇఅశీఎ% స్పేస్ వంటి ప్రైవేట్ కంపెనీలు అంతరిక్ష పరిశోధనలో పెద్ద పాత్ర పోషిస్తున్నాయి. ఇది అంతరిక్ష ప్రయాణ ఖర్చును తగ్గిస్తుంది మరియు ఎక్కువ మంది అంతరిక్షాన్ని అనుభవించడానికి వీలు కల్పిస్తోంది.

**అంతరిక్ష వాణిజ్యీకరణ :** వాణిజ్య అంతరిక్ష కేంద్రాన్ని అభివృద్ధి చేయాలనే యాక్సియమ్ స్పేస్ దృష్టి అంతరిక్ష పరిశోధనలో తదుపరి పెద్ద మైలురాళ్లలో ఒకటిగా భావిస్తున్నారు. ఈ వాణిజ్య వేదిక వ్యాపారాలు, పరిశోధకులు మరియు పర్యాటకులు అంతరిక్షంలో కార్యకలాపాలు నిర్వహించడానికి, అంతరిక్ష తయారీ, అంతరిక్ష పర్యాటకం మరియు అంతరిక్ష ఆధారిత పరిశోధన వంటి పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి అనుమతిస్తుంది. యాక్స్-4 మిషన్ అంతరిక్ష సాంకేతికత మరియు వాణిజ్యీకరణలో అనేక పురోగతులను హైలైట్ చేసింది:

**5. అంతర్జాతీయ సహకారం**

**బహుళ సంస్థల మధ్య సహకారం ద్వారా యాక్స్-4 మిషన్ సాధ్యమైంది:** నాసా కమర్షియల్ క్రూ ప్రోగ్రామ్ ప్రైవేట్ కంపెనీలు భాగస్వామ్యాల ద్వారా వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపడానికి వీలు కల్పించడంలో కీలక పాత్ర పోషించింది. శిక్షణ, కార్యాచరణ మద్దతు మరియు ఐఎస్ఎస్ కి ప్రాప్యతను అందించడం ద్వారా,నాసా ప్రైవేట్ అంతరిక్ష సంస్థలు తక్కువ భూమి కక్ష్యకు సిబ్బందితో కూడిన మిషన్లను చేపట్టడానికి మార్గం సుగమం చేసింది.

**స్పేస్ఎక్స్ :** ఎలోన్ మస్క్ నేతృత్వంలోని స్పేస్ఎక్స్, యాక్స్-4 మిషన్కు ప్రయోగం మరియు అంతరిక్ష నౌకను అందించింది. క్రూ డ్రాగన్ అంతరిక్ష నౌక, ఫాల్కన్ 9 రాకెట్తో పాటు, పునర్వినియోగ అంతరిక్ష సాంకేతికతకు అత్యాధునిక ఉదాహరణ. స్పేస్ఎక్స్ అంతరిక్ష రవాణాలో అగ్రగామిగా మారింది, మానవులను మరియు సరుకును అంతరిక్షానికి పంపే ఖర్చును నాటకీయంగా తగ్గించింది.

**ఆక్సియమ్ స్పేస్ :** ఆక్స్-4లో ఆక్సియమ్ స్పేస్ పాత్ర కీలకమైనది, ఎందుకంటే వారు మిషన్ను నిర్వహించారు మరియు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఆక్సియమ్ మొదటి ప్రైవేట్ స్పేస్ స్టేషన్ను నిర్మించడానికి కూడా కృషి చేస్తోంది, ఇది అంతరిక్ష కార్యకలాపాల వాణిజ్యీకరణను మరింత సులభతరం చేస్తుంది.

**అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం** :ఐఎస్ ఎస్ అనేది నాసా (అమెరికా), రోస్కామస్ (రష్యా), జాక్స (జపాన్), ఈఎస్ఏ (యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ) మరియు కె ఎస్ ఏ ఏ (కెనడియన్ స్పేస్ ఏజెన్సీ)ఐఎస్ ఎస్ ని ఒక వేదికగా ఉపయోగిస్తాయి.





**6. భారతదేశం మరియు ప్రపంచ అంతరిక్ష అన్వేషణపై ప్రభావాలు**

యాక్స్-4 మిషన్ భారతదేశం మరియు ప్రపంచ అంతరిక్ష పరిశ్రమ రెండింటికీ గణనీయమైన ప్రభావాలను కలిగి ఉంది.

**పెరుగుతున్న భారతదేశం అంతరిక్ష సామర్థ్యాలు :** భారతదేశం అంతరిక్ష పరిశోధనలో గొప్ప పురోగతి సాధించింది, ఇస్రో (ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్) వంటి సంస్థలు చంద్రయాన్ (చంద్ర మిషన్లు) మరియు మంగళయాన్ (మార్స్ మిషన్) వంటి విజయవంతమైన మిషన్లకు నాయకత్వం వహిస్తున్నాయి . భారతదేశంలో ప్రైవేట్ అంతరిక్ష రంగం కూడా అభివృద్ధి చెందుతోంది, స్కైరూట్ ఏరోస్పేస్ మరియు అగ్నికుల్ కాస్మోస్ వంటి సంస్థలు అంతరిక్ష సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నాయి. ప్రపంచ అంతరిక్ష పరిశోధనను ప్రైవేట్ కంపెనీలు ఎక్కువగా నడిపిస్తున్నాయని మరియు ప్రపంచ అంతరిక్ష పోటీలో పోటీతత్వాన్ని కొనసాగించడానికి భారతదేశం ప్రభుత్వం నేతృత్వంలోని మరియు ప్రైవేట్ అంతరిక్ష కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనవలసి ఉంటుందని యాక్స్-4 మిషన్ గుర్తు చేస్తుంది.

**అంతరిక్ష పర్యాటకం మరియు భారతదేశం :** పెరుగుతున్న అంతరిక్ష పర్యాటక రంగం భారతీయ వ్యవస్థాపకులకు మరియు పౌరులకు అవకాశాలను అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా అంతరిక్ష పర్యాటకం ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నప్పటికీ, రాబోయే దశాబ్దాలలో ఇది విపరీతంగా వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఆక్సియమ్ స్పేస్ వంటి వాణిజ్య అంతరిక్ష సంస్థలు కొత్త ఆవిష్కరణలు చేస్తూనే ఉండటంతో, భవిష్యత్తులో మరిన్ని ప్రైవేట్ భారతీయ పౌరులు కూడా అంతరిక్ష కార్యకలాపాలలో పాల్గొనే అవకాశం పొందే అవకాశం ఉంది.

**అంతరిక్ష పరిశోధన భవిష్యత్తు :** యాక్స్-4 మిషన్ ఐఎస్ ఎస్ పరిశోధన సామర్థ్యాలను విస్తరించడానికి దోహదపడింది. భవిష్యత్ మిషన్ల కోసం అంతర్జాతీయ అంతరిక్ష సంస్థలతో భారతదేశం సహకారం అంతరిక్ష శాస్త్రం, సాంకేతికత మరియు పరిశోధనలలో భారతదేశం కీలక పాత్ర పోషించేలా చూడటంలో కీలకం.



**7. సవాళ్లు మరియు భవిష్యత్తు అవకాశాలు :** ఆక్సియం-4 మిషన్ మరియు ఇలాంటి మిషన్లు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి:

**ఖర్చు :** అంతరిక్ష ప్రయాణం ఖరీదైనదిగా ఉంది. అంతరిక్ష వాణిజ్యీకరణ ఖర్చులను తగ్గిస్తుందని భావిస్తున్నప్పటికీ, అంతరిక్ష పర్యాటకం మరియు ప్రైవేట్ అంతరిక్ష మిషన్లు ఇప్పటికీ ప్రధానంగా సంపన్న వ్యక్తులు మరియు సంస్థలకు అందుబాటులో ఉన్నాయి.

**భద్రత :** అంతరిక్ష ప్రయాణ సాంకేతికత గొప్ప పురోగతి సాధించినప్పటికీ, ప్రైవేట్ వ్యోమగాముల భద్రత అత్యంత ముఖ్యమైనది. SpaceX మరియు Axiom Space వంటి కంపెనీలు ప్రమాదాలను తగ్గించడానికి వారి అంతరిక్ష నౌక మరియు మిషన్ కార్యకలాపాల భద్రతా లక్షణాలను మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి.

**నిబంధనలు :** ప్రైవేట్ కంపెనీలు అంతరిక్ష పరిశోధనలో ఎక్కువగా పాల్గొంటున్నందున, అంతరిక్ష కార్యకలాపాలను నియంత్రించే అంతర్జాతీయ నిబంధనల అవసరం పెరుగుతుంది. అంతరిక్ష శిథిలాలు, కక్ష్య ట్రాఫిక్ నిర్వహణ మరియు అంతరిక్ష వనరులను బాధ్యతాయుతంగా ఉపయోగించడం వంటి సమస్యలకు దేశాలు మరియు ప్రైవేట్ సంస్థల మధ్య జాగ్రత్తగా సమన్వయం అవసరం.

**ముగింపు :** ఆక్సియం -4 మిషన్ (యాక్స్-4) అంతరిక్ష వాణిజ్యీకరణలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది, మానవ అంతరిక్ష అన్వేషణ రంగంలో ప్రైవేట్ కంపెనీల విస్తరిస్తున్న పాత్రను ప్రదర్శిస్తుంది. శాస్త్రీయ పరిశోధన, అంతరిక్ష పర్యాటకం మరియు అంతర్జాతీయ సహకారంపై దాని ప్రాధాన్యతతో, ఈ మిషన్ అంతరిక్ష అన్వేషణ యొక్క భవిష్యత్తు దిశను హైలైట్ చేస్తుంది, ఇది ప్రైవేట్ రంగ ఆవిష్కరణల ద్వారా ఎక్కువగా నడపబడుతుంది. భారతదేశానికి, ఆక్స్-4 మిషన్ ప్రపంచ భౌగోళిక రాజకీయాలలో అంతరిక్షం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను మరియు ప్రభుత్వ మరియు ప్రైవేట్ అంతరిక్ష ప్రయత్నాలలో భారతదేశం తన సామర్థ్యాలను నిర్మించుకోవడం కొనసాగించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుంది.

**జనక మోహన రావు దుంగ. 8247045230**



### ఆక్సియం-4 మిషన్ (యాక్స్-4) అంటే ఏమిటి?

ఆక్సియం -4 మిషన్ (యాక్స్-4) అనేది మానవ అంతరిక్ష ప్రయాణ అవకాశాలను అందించడం మరియు మొదటి వాణిజ్య అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించడంపై దృష్టి సారించిన ప్రైవేట్ అంతరిక్ష సంస్థ ఆక్సియం స్పేస్ నిర్వహించే ప్రైవేట్ సిబ్బందితో నాసా మరియు రోస్కోస్మోస్ వంటి సాంప్రదాయ ప్రభుత్వ సంస్థలకు మించి అంతరిక్ష పరిశోధనలో గణనీయమైన మార్పును సూచిస్తుంది.



# దసరా స్పెషల్ గా సెప్టెంబర్ 25న
# 'అఖండ 2: తాండవం'

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ 'అఖండ 2: తాండవం' కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఈ హై-ఆక్టేన్ సీక్వెల్ కథ, స్కేల్, నిర్మాణం, సాంకేతిక నైపుణ్యం.. ప్రతి అంశంలో అఖండను మించి ఉంటుదని హామీ ఇస్తోంది. ప్రతిష్టాత్మకమైన 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట అత్యంత భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం. తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలకృష్ణ పుట్టినరోజు(జూన్ 10) పురస్కరించుకొని 'అఖండ 2: తాండవం' సెన్సేషనల్ టీజర్ ని రిలీజ్ చేశారు మేకర్స్. టీజర్ అదిరిపోయింది. ఈ టీజర్ తో బాలయ్యకు బెస్ట్ బర్త్ డే గిఫ్ట్ అందించింది అఖండ 2 టీం. ఈ టీజర్‌లో అద్భుతమైన ఎలిమెంట్ ఫెరోషియస్, డివైన్ తో కూడిన బాలకృష్ణ సెన్సేషనల్ లుక్. ఇది పాత్రకు పర్ఫెక్ట్ యాప్ట్ అయ్యింది. బాలకృష్ణను అందరికంటే అద్భుతంగా ప్రెజెంట్ చేయగలరని బోయపాటి మరోసారి నిరూపించారు. టీజర్ లో త్రిశూలం నంది, మంచుతో కప్పబడిన కైలాసం నేపథ్యం మెస్మరైజ్ చేశాయి. ఇది పాత్ర వెనుక ఉన్న రీసెర్చ్, సినిమా ఇతివృత్తాన్ని ప్రెజెంట్ చేశాయి. బాలకృష్ణ ఫెరోషియస్ యాక్షన్ గూస్ బంప్స్ తెప్పించింది. "నా శివుడి అనుమతి లేనిదే ఆ యముడైన కన్నెత్తి చూడడు. నువ్వు చూస్తావా.. అమాయకుల ప్రాణాలు తీస్తావా 'అంటూ అఘోర పాత్రలో బాలయ్య చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్ మెస్మరైజ్ చేసింది.



## 'వార్ 2' కాస్ట్యూమ్ డిజైనర్ అనైతా ష్రాఫ్ అడజానియా



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ కాంబినేషన్‌లో 'వార్ 2' చిత్రం రానున్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గా రిలీజ్ చేసిన టీజర్‌తో ఒక్కసారిగా అంచనాలు అమాంతం పెరిగాయి. ఇక ఈ టీజర్‌లో ఎన్టీఆర్ లుక్స్, స్టైలింగ్ గురించి అందరూ మాట్లాడుకున్నారు. ఇక తన కాస్ట్యూమ్స్‌కి, తన పని తనానికి వచ్చిన ప్రశంసలు, అభిమానుల నుంచి వచ్చిన ప్రేమను చూసి 'వార్ 2' కాస్ట్యూమ్ డిజైనర్ అనైతా ష్రాఫ్ అడజానియా ఆశ్చర్యపోయారు. దేశంలోనే అత్యుత్తమ స్టైలిస్ట్‌గా గౌరవించబడే అనైతా ఈ మేరకు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. "వార్ 2'లో మొదటిసారి ఎన్టీఆర్‌తో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఆయనతో పని చేయడం పూర్తిగా సంతోషాన్ని ఇచ్చింది. ఆయన సెట్స్‌లోకి ఎంట్రీ ఇస్తే ఆ ఎనర్జీ అంతా అందరిలోకి వచ్చేస్తుం టుంది. ఆయనలో ఏదో తెలియని ఆకర్షణ శక్తి ఉందనిపిస్తుంది. తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఎంతో ఉల్లాసంగా ఉంచుతారు. ఆపై అతను పోషిస్తున్న పాత్రలో ఎన్నో రకాల లేయర్స్ ఉంటాయి. అందుకే ఎన్టీఆర్ కోసం చాలా లుక్స్ డిజైన్ చేశాం. ఆయన పాత్రలోని స్వభావాన్ని ప్రతిబింబించేలా కాస్ట్యూమ్స్ డిజైన్ చేశాం. ఓ లక్ష్యంతో, ఉద్దేశ్యంతో పనిచేసే మానవ యంత్రంలా చూపించే ప్రయత్నం చేశామ'ని అన్నారు.

## త్రిపుల్ రోల్‌లో బన్నీ

విశ్వ నటుడు కమల్ హాసన్ మాత్రమే దశావతారం ఎత్తారు. ఆ సినిమా లో ఏకంగా పది పాత్రలు పోషించిన ఏకైక ఇండియన్ లెజెండరీగా చరిత్ర సృష్టించారు. అలాంటి నటుడుకి ద్విపాత్రా భినయం... త్రిపాత్రాభి నయాలు అన్నది చాలా చిన్న విషయం. అటుపై చియాన్ విక్రమ్ రకరకాల పాత్రలు పోషించారు. వివిధ గెటప్స్‌లో ప్రేక్షకులను అలరించారు. నటులుగా దేశంలోనే ఇద్దరు ఎంతో ప్రత్యేకమైన వాళ్లు. కమల్ హాసన్ తర్వాత స్థానం ఎవరిది అంటే విక్రమ్ మాత్రమే అర్హుడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అతడి ప్రతిభ పాత్రలు మాత్రమే ఆ స్థానాన్ని కట్టబెట్టాయి. టాలీవుడ్‌లోనూ చాలా మంది నటులు డ్యూయెల్ రోల్ పోషించారు. అయితే నేటి జనరేషన్ హీరోలు త్రిపాత్రాభినయం ఎవరూ చేయలేదు. రామ్ చరణ్, మహేష్, ప్రభాస్, ఎన్టీఆర్ ఇలా చాలా మంది స్టార్లు ఉన్నారు. కానీ ఎవరూ ఇంతవరకూ మూడు పాత్రలు పోషించలేదు. అయితే ఇప్పుడా సాహసం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చేస్తున్నాడు. బన్నీ 22వ చిత్రం అట్లీ తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. గ్లోబల్ రేంజ్‌లో ఈ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నాడు. ఈ సినిమా నిర్మాణం కోసం సన్ పిక్చర్స్ వందల కోట్లు ఖర్చు చేస్తుంది. ప్రీ ప్రొడక్షన్ పనులకే కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. ఎక్కడా రాజీ పడకుండా ముందుకెళ్తుంది. అయితే ఈసినిమా స్టోరీ బన్నీ ని త్రిపాత్రాభినయానికి డిమాండ్ చేస్తుందిట. ఇప్పటి వరకూ ద్విపాత్రాభినయం అంటూ ప్రచారం సాగింది. కానీ రెండ కాదు మూడు పాత్రలు పోషిస్తున్నాడు? అన్నది కొత్త అంశం. ఇదే నిజమైతే ఇది రికార్డు అవుతుంది. ఇంతవరకూ ఏ హీరో మూడు పాత్రలు పోషించే సాహసం చేయలేదు. ఏ డైరెక్టర్ కూడా ఆ ఛాన్స్ తీసుకోలేదు. ఒకటి లేదా రెండు పాత్రతోనే హీరో పాత్రలను చుట్టేసేవారు. కానీ అట్లీ మాత్రం బన్నీతో మూడు పాత్రలు వేయించి మరో విశ్వనటుడిని తయారు చేస్తున్నాడు..





## 'బ్రోకోడ్'తో హీరోగా, నిర్మాతగా ప్రేక్షకుల ముందుకు రానున్న రవి మోహన్

కోలీవుడ్‌లో రవి మోహన్‌కు ఉండే క్రేజ్ అందరికీ తెలిసిందే. ఇన్నేళ్లు హీరోగా అందరినీ మెప్పించిన రవి మోహన్ ఇకపై నిర్మాతగానూ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా ఆయన హీరోగా, నిర్మాతగా రానున్న 'బ్రోకోడ్' చిత్రానికి సంబంధించిన అప్డేట్ ప్రకటించారు. 'డిక్కిలూనా', 'వడక్కుపట్టి రామసామి' వంటి చిత్రాలతో ప్రసిద్ధి చెందిన కార్తీక్ యోగి దర్శకత్వంలో ఈ 'బ్రోకోడ్' రానుంది. నలుగురు ప్రముఖ మహిళా నటులతో పాటు ప్రముఖ నటుడు ఎస్.జె. సూర్య కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రను పోషించనున్నారు. పోర్ తోజిల్ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందించిన కలైసెల్వన్ శివాజీ, యానిమల్, అర్జున్ రెడ్డి వంటి విజయాలను అందించిన హర్షవర్ధన్ ఈ ప్రాజెక్ట్ కోసం పని చేయనున్నారు. ఎడిటర్‌గా ప్రదీప్ ఇ. రాఘవ్, ఆర్ట్ డైరెక్టర్‌గా ఎ. రాజేష్ వ్యవహరించనున్నారు. స్లాప్ స్టిక్ కామెడీ అంశాలతో కూడిన వినోదాత్మక ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని నటుడు రవి మోహన్ స్వయంగా రవి మోహన్ స్టూడియోస్ బ్యానర్‌లో నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి దర్శకుడు కార్తీక్ యోగి మాట్లాడుతూ.. 'నేను రవి మోహన్‌కి కథ చెప్పినప్పుడు ఆయన చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు. ఆయన ఈ కథను పూర్తిగా ఆస్వాదించారు. కథ విన్న వెంటనే దానిని నిర్మించడానికి ముందుకు వచ్చారు. ఈ చిత్రంలో స్లాప్ స్టిక్ హాస్యం అధికంగా ఉంటుంది. ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ అందించేలా రూపొందిస్తున్నామ'ని అన్నారు.

## "తమ్ముడు" ట్రైలర్ రిలీజ్

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. ఈ నెల 11న సాయంత్రం 5 గంటలకు "తమ్ముడు" సినిమా ట్రైలర్ విడుదల చేయబోతున్నట్లు క్రియేటివ్ గా, ఎంటర్ టైనింగ్ వీడియోతో తెలిపారు."తమ్ముడు" మూవీ ట్రైలర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ వీడియో ఫన్నీగా డిజైన్ చేశారు. తాను గట్టిగా అడిగినందు వల్లే ఈ చిత్ర రిలీజ్ డేట్ ను ప్రకటించారని, ట్రైలర్ రిలీజ్ చేయమని అడిగితే చేస్తారని హీరోయిన్



వర్ష బొల్లమ్మ చెప్పగా, తాను అడిగితేనే మూవీ రిలీజ్ డేట్ చెప్పారని లయ అంటుంది. వీళ్లిద్దరితో పోటీ పడుతూ స్వసిక విజయన్, సప్తమి గౌడ, బేబి శ్రీరామ్ దిత్య తాము చెప్పడం వల్లే "తమ్ముడు" మూవీ రిలీజ్ డేట్ ను ప్రకటించారని అంటారు. ఇలా వీళ్లు గొడవ పడుతుండగా, దర్శకుడు శ్రీరామ్ వేణు వచ్చి 'మీ డౌట్స్ అన్నీ క్లారిఫై కావాలంటే ట్రైలర్ చూడండి.' అని చెప్తాడు. ట్రైలర్ అనౌన్స్ మెంట్ ఇలా సరికొత్తగా డిజైన్ చేయడం మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా..దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు.

## అలీ క్లాప్ తో లాంఛనంగా ప్రారంభమైన 'చండీ దుర్గమా'

మంచి ప్యాడింగ్ ఆర్టిస్టులతో పాటు నూతన నటీనటులను పరిచయం చేస్తూ హెచ్ బి జె క్రియేషన్స్, మదర్ అండ్ ఫాదర్ పిక్చర్స్ నిర్మిస్తున్న సినిమా చండీ దుర్గమా. ఈ సినిమాకు జయశ్రీ వెల్ది నిర్మాత. ఒలి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మైను ఖాన్ ఎండీ దర్శకత్వం వహిస్తున్నారు. చండీ దుర్గమా సినిమా పూజా కార్యక్రమాలతో హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ కమెడియన్ అలీ ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. కెమెరా స్విచ్ ఆన్ నటుడు చిట్టి చేయగా, ముహూర్తపు సన్నివేశానికి రఘు కారుమంచి దర్శకత్వం వహించారు.



ఈ సందర్భంగా%ా%.. ప్రముఖ కమెడియన్ అలీ మాట్లాడుతూ – చండీ దుర్గమా సినిమా ప్రారంభోత్సవానికి అతిథిగా రావడం సంతోషంగా ఉంది. అమ్మవారి కథతో వస్తున్న సినిమా కాబట్టి మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. సినిమా కూడా ప్రేక్షకుల ఆదరణ పొందాలి. ప్రొడ్యూసర్ జయశ్రీ గారికి, డైరెక్టర్ మైను ఖాన్ తో సహా టీమ్ అందరికీ మంచిపేరు తీసుకువస్తుందని ఆశిస్తున్నా. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

డైరెక్టర్ మైను ఖాన్. ఎండీ. మాట్లాడుతూ – మా చండీ దుర్గమా చిత్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చి క్లాప్ కొట్టిన అలీ గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. రఘు కారుమంచి, చిట్టి కూడా మాకు సపోర్ట్ చేసేందుకు ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. ఇటీవల అమ్మవారి నేపథ్యంగా సినిమాలు రూపొందడం లేదు. సౌందర్య అమ్మోరు, విజయశాంతి చండీ సినిమా తర్వాత అమ్మవారి కథతో సినిమా రాలేదు. ఇప్పటి ట్రెండ్‌కు అనుగుణంగా, ఈతరం ప్రేక్షకులకు నచ్చేలా డార్క్ థీమ్‌లో సరికొత్త స్క్రీన్ ప్లే, కాన్సెప్ట్‌తో చండీ దుర్గమా చిత్రాన్ని రూపొంది స్తున్నాం. ప్రస్తుతం థియేటర్స్‌కు ప్రేక్షకులు రావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో థియేటర్స్‌కు ఆడియెన్స్‌ను రప్పించేలా చండీ దుర్గమా సినిమా మేకింగ్‌ను డిజైన్ చేస్తున్నాం. కో ప్రొడ్యూసర్ ఒలీ చెప్పిన ఒక పాయింట్ ఆధారంగా ఈ చిత్ర కథను నేను రాశాను. ఇటీవల కాలంలో ఇలాంటి కాన్సెప్ట్ రాలేదు. చండీ దుర్గమా సినిమా ఒక మాస్టర్ పీస్ అవ్వాలని కోరుకుంటున్నా అన్నారు.



## 2025లోనూ రష్మిక మ్యాజిక్

తెలుగులో వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో నేషనల్ క్రష్‌గా పేరు తెచ్చుకున్న రష్మిక మందన్న గత ఏడాది వరుసగా భారీ బ్లాక్ బస్టర్లని దక్కించుకుని హీరోయిన్‌గా పాన్ ఇండియా సినిమాలతో సరికొత్త రికార్డుల్ని సొంతం చేసుకుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పాన్ ఇండియా మూవీ పుష్ప 2 వరల్డ్ వైడ్‌గా ఏ స్థాయి సంచలనాలు సృష్టించిందో అందరికి తెలిసిందే. వరల్డ్ వైడ్‌గా ఈ మూవీ దాదాపుగా రూ.1800 కోట్లు రాబట్టి సంచలనం సృష్టించింది. ఇక ఇదే హవాని కొనసాగిస్తూ రష్మిక నంటించిన చావా కూడా రూ.800 కోట్లు రాబట్టడం విశేషం. విక్కీ కౌశల్ హీరోగా ఛత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంభాజీ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వసూళ్ల పరంగా సరికొత్త రికార్డులు నమోదు చేసి రష్మిక కెరీర్‌లో తిరుగులేని సినిమాగా నిలిచింది. ఈ రెండు పాన్ ఇండియా సక్సెస్‌ల తరువాత రష్మిక సింకిందర్‌తోనూ ఇదే ఫీట్‌ని రిపీట్ చేస్తుందని అంతా భావించారు కానీ అది జరగలేదు. సల్మాన్‌ఖాన్ హీరోగా మురుగదాస్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచి షాక్ ఇచ్చింది. ఇదిలా ఉంవటే 2025లో నాలుగు క్రేజీ ప్రాజెక్ట్‌లతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఇందులో ముందుగా రిలీజ్ అవుతున్న మూవీ కుబేర. ధనుష్ హీరోగా నటించిన ఈ సినిమాలో నాగార్జున కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే అంచనాలు నెలకొన్న ఈ మూవీ జూన్ 20న పాన్ ఇండియా సినిమాగా భారీ స్థాయిలో ఐదు భాషల్లో రిలీజ్‌కు సిద్ధమవుతోంది. దీనిపై రష్మిక భారీ అంచనాలే పెట్టు కుంది. దీని తరువాత రష్మిక మరో క్రేజీ ప్రాజెక్ట్ చేస్తోంది. అదే థామ. స్త్రీ, ముంజ్యా, స్త్రీ 2 వంటి బ్లాక్ బస్టర్లని అందించిన మడోక్ ఫిల్మ్స్ ఈ మూవీని నిర్మిస్తోంది. అతీంద్రియ శక్తుల నేప థ్యంలో సాగే రొమాంటిక్ కామెడీ ఇది. ముంజ్యాకు దర్శకత్వం వహించిన ఆదిత్య సర్పోట్దార్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయుష్మాన్ ఖురానా, నవాజుద్దీన్ సిద్ధిఖీ కీలక పాత్రల్లో నటిస్తు న్నారు. ఇప్పటికే భారీ హైప్ క్రియేట్ అయిన ఈ సినిమా స్త్రీ 2 తరహాలో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లని రాబడుతుందని బాలీ వుడ్ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీని దీపావళికి రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. అయితే స్త్రీ 2, ముంజ్యా సినిమాల్లో కామెడీ, హారర్ ప్రధానంగా ప్రేక్షకుల్ని ఎట్రాక్ట్ చేసి ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలతో పాటు రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టడంతో ప్రధాన పాత్ర పోషిం చాయి. అయితే థామ మాత్రం అలా కాదు అతీంద్రియ శక్తులని ప్రధానంగా చూపిస్తూ ఓ రొమాంటిక్ కామెటీ లవ్ డ్రామాగా తెరకెక్కుతోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044